# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





స్వచ్ఛత.. ప్రజల జీవన విధానం కావాలి

9





# స్వర్ణ ఆంధ్ర! స్వచ్ఛ ఆంధ్ర!!

## ఇదే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకెళ్తున్నాం..

2

- ఐదుకోట్ల ఆంధ్రులూ భాగస్తులు కావాలి
- పరిశుభ్రత, ఆహ్లాద వాతావరణంతోనే ఆరోగ్యం
- పారిశుద్ధ్య సాధనకు చేతులు కలుపుదాం
- మంచి ఆలోచనలు.. జీవితాన్నే మార్చేస్తాయి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు
- మైదుకూరు నుంచి 'స్వచ్ఛ ఆంధ్ర'కు శ్రీకారం



5

కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షా శనివారం రాత్రి ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లారు. అమిత్ షాకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సాదర స్వాగతం పలికారు. షా రాకతో ఆయన గౌరవార్ధం చంద్రబాబు నివాసంలో ఏర్పాటు చేసిన విందు అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ముగ్గురూ కీలక చర్చలు జరిపారు. నేడు జరగనున్న ఎన్టీఆర్‌ఎఫ్ వేడుకల్లో అమిత్ షా పాల్గొంటారు. ఇదిలావుంటే -రాష్ట్రానికి వచ్చిన అమిత్ షాకు ఐటీ మంత్రి లోకేష్ ఎయిర్‌పోర్టులో సాదర స్వాగతం పలికారు.



## ఎన్టీఆర్ స్ఫూర్తితో..
## పేదరికంలేని సమాజం

4

- సాధన దిశగా వేగంగా అడుగులేస్తున్నాం..
- సీమ ప్రజల దాహార్తి తీర్చిన ఎన్టీఆర్..
- రాజకీయాలకు ఆయన కొత్త నిర్వచనమిచ్చారు
- వర్ధంతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నివాళి



## ఎన్టీఆర్ అంటే మూడక్షరాలు కాదు,
## అదో.. ప్రభంజనం

6

- తెలుగు జాతికి గర్వకారణం
- భారతరత్న కోసం ప్రయత్నిస్తున్నాం.. వస్తుంది
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ఏపీలో సంక్షేమ పథకాలు
- ఎన్టీఆర్ ఘాట్‌లో మంత్రి లోకేష్, తల్లి భువనమ్మ నివాళి



## తెలుగుజాతి గుండెల్లో
## దేవుడు.. ఎన్టీఆర్

8

- సంక్షేమ పథకాలతో పేదల కడుపు నింపారు
- కూడు, గూడు, గుడ్డ నినాదంతో పాలించారు
- అందుకే అన్నగా చిరస్థాయిగా నిలిచిపోయారు
- ఎన్టీఆర్ భవన్‌లో మంత్రులు, పార్టీ శ్రేణుల నివాళి

## మరణంలేని మహాపురుషుడు ఎన్టీఆర్



7






# దావోస్‌లో 'బ్రాండ్ ఏపీ'



- ప్రపంచ ఆర్థిక సదస్సుపైనే ముఖ్యమంత్రి చంద్రబాబు గురి
- నేడు ఢిల్లీనుంచి జ్యూరిచ్‌కు సీఎం బృందం పయనం..
- ప్రపంచ వ్యాపార దిగ్గజాలతో కీలక సమావేశాలు
- కొత్త పాలసీలు, రాష్ట్ర అనుకూలతలపై ప్రజంటేషన్
- పెట్టుబడిదారులకు ఏపీ రెడ్ కార్పెట్.. నాలుగు రోజుల పర్యటన రాష్ట్రానికి కీలకం

5

10

అట్టహాసంగా...

## ఫ్లెమింగో ఫెస్టివల్ 2025

ప్రారంభించిన పర్యాటక మంత్రి కందుల

మూడురోజుల పాటు జరగనున్న ఉత్సవాలు








# స్వర్ణ ఆంధ్ర! స్వచ్ఛ ఆంధ్ర!!

మైదుకూరు (చైతన్య రథం): స్వచ్ఛాంధ్రప్రదేశ్ సామాజిక సేవా కార్యక్రమంలో ఐదు కోట్ల ఆంధ్రులు భాగస్వాములు కావాలి. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కోసం ముందుకొచ్చిన లక్షలాదిమందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. గాంధీజీ కలలుకన్న పరిశుభ్రమైన భారతదేశం కోసం మనమంతా పాటుపడదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో గెలుపు తర్వాత స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించామని, అది మైదుకూరు నుంచే మొదలుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి నెలా మూడో శనివారం జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని సీఎం పిలుపునిచ్చారు. మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర' ర్యాలీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన పారిశుద్ధ్య కార్మికులను ముఖ్యమంత్రి సత్కరించారు. అనంతరం పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. వందనమ్మ అనే మహిళ ఇంటికివెళ్లి చెత్త నిర్వహణను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు.

## పారిశుద్ధ్య సాధనదిశగా ప్రతి ఒక్కరూ చేతులు కలపాలి

2014, అక్టోబర్ 2న నరేంద్ర మోదీ నాయకత్వంలో స్వచ్ఛ భారత్‌కు శ్రీకారం చుట్టారు. అదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నాము. నేను 1995లోనే పచ్చదనం పరిశుభ్రతకు శ్రీకారం చుట్టాను. పారిశుద్ధ్య సాధన, పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జనకు ముగింపు పలకడంవంటి కార్యక్రమాలు నిర్వహించాము. మన చుట్టుపక్కల ఇంకా పూర్తిస్థాయిలో పరిశుభ్రత లేదు. జపాన్‌వంటి దేశాల్లో కాగితం ముక్క కూడా రోడ్డుపై వేయరు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్త ఊడ్చి రోడ్డుపై వేస్తాము. ఇదో అలవాటుగా మారింది. ఒక రాజకీయ నాయకుడిగా నేను పాదయాత్ర సమయంలో ప్రత్యక్షంగా చూశాను. కొన్నిచోట్ల అపరిశుభ్రత తాండవించేది. ఊరి మొదట్లోనే మరుగుదొడ్లు, చెత్తా, చెదారం దర్శనమిచ్చేవి. మరుగుదొడ్లు లేక పల్లెల్లో ఆడవాళ్లు ఇబ్బందులు పడేవారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సమైక్యాంధ్రలో ఆత్మగౌరవం పేరుతో ప్రతి ఆడబిడ్డకు మరుగుదొడ్లు కట్టించాము. కట్టెల పొయ్యితో వంట చేస్తూ నా తల్లి సహా ఎందరో ఆడబిడ్డలు పడుతున్న కష్టం కళ్లారా చూసి దీపం పథకం ప్రవేశపెట్టాను. దీపం -2 కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాము. 2015 ఫిబ్రవరి 8న ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహించిన ప్రధాని మోదీ దేశాన్ని స్వచ్ఛ భారతదేశంగా తయారుచేయాలని కమిటీ వేశారు. ఆ కమిటీకి నన్ను కన్వీనర్‌గా నియమించారు. ప్రపంచమంతా తిరిగి కొత్త విషయాలు తెలుసుకుని సమగ్ర నివేదిక ఇచ్చాను. దాని ప్రకారం దేశమంతా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వనరుల సమీకరణ, ప్రజల్లో స్ఫూర్తి నింపడం, సమర్ధవంతంగా పనిచేసిన వ్యక్తులను గౌరవించడంవంటి వాటిపై దృష్టిపెట్టి మంచి ఫలితాలు సాధించాము' అని వివరించారు.





- ప్రభుత్వ లక్ష్యంగా ముందుకెళ్తున్నాం..
- ఐదుకోట్ల ఆంధ్రులూ భాగస్తులు కావాలి
- పరిశుభ్రత, ఆహ్లాద వాతావరణంతోనే ఆరోగ్యం
- పారిశుద్ధ్య సాధనకు చేతులు కలుపుదాం
- మంచి ఆలోచనలు.. జీవితాన్నే మారుస్తాయి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు
- మైదుకూరు నుంచి 'స్వచ్ఛ ఆంధ్ర'కు శ్రీకారం

## పారిశుద్ధ్య నిర్వహణలో రాజీపడం

కొన్ని తరాలుగా ఆచరించినవే మనకు అలవాటుగా వస్తాయి. ప్రతి ఒక్క వ్యక్తి మంచిగా ఆలోచన చేయాలి. మనసును స్వచ్ఛంగా ఉంచుకోవాలి. శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. లేకపోతే ఆరోగ్య సమస్యలు తప్పవు. ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. మనం పనిచేసే వాతావరణం ఆహ్లాదంగా ఉండేలా చూసుకోవాలి. రాష్ట్రంలో ఉండే ప్రతిఒక్కరూ ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. కొన్ని నిర్దిష్ట లక్ష్యాలు పెట్టుకున్నాము. 12 నెలలూ.. 12 థీమ్‌లు తీసుకున్నాము. మీలో చైతన్యం తీసుకొస్తాం. మనం పాటిస్తేనే ఎదుటివారు మన మాట వింటారు. పది మందికి స్ఫూర్తినిచ్చేలా ఉండాలి. పరిశుభ్రత ఉంటేనే పర్యాటకులు రాష్ట్రానికి వస్తారు. పిల్లల్లు, పెద్దలు పర్యావరణం, పరిశుభ్రతపై అవగాహన పెంచు కోవాలి. నూటికి నూరుశాతం వ్యర్థాలు సేకరిస్తాము. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఆ వ్యర్థాలను 100 శాతం శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేస్తాము. తిరిగి ఉపయోగించగల వ్యర్థాలను రీ సైక్లింగ్ చేస్తాము.ప్రతి ఇంటిదగ్గర చెత్త సేకరించారా, లేదా అనేదానిపై మానిటరింగ్ చేస్తాము. చెత్తనుంచి ఆదాయం వస్తుంది. రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్లమంది ముందుకొస్తే మనం అనుకున్న పని విజయవంతమవుతుంది అని చంద్రబాబు పేర్కొన్నారు.

## మంచి ఆలోచనలు జీవితాన్నే మార్చేస్తాయి

చెడు ఆలోచనలు రాకుండా మన మైండ్‌ని మనమే నియంత్రించుకోవాలని చంద్రబాబు సూచించారు. 2025 అక్టోబర్ 2నాటికి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సమర్ధవంతంగా అమలు చేస్తాము. 2014-19 మధ్య స్వచ్ఛాంధ్రప్రదేశ్ పేరుతో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించాము. చాలా ఫలితాలు వచ్చాయి. పట్టణ ప్రాంతాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. నేను మచిలీపట్నంలో పర్యటించినప్పుడు నాలుగు రోడ్లు కలిసే సెంటర్‌లో గుట్టలు గుట్టలుగా చెత్త వేయడాన్ని గమనించాను. దానివల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పీల్చే గాలి, తాగే నీరు కలుషితమయ్యే ప్రమాదముంది. అందుకే పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. అక్టోబర్ 2 నాటికి నూటికి నూరుశాతం ఎక్కడా చెత్త కనపడకూడదని మున్సిపల్ శాఖకు ఆదేశాలిచ్చాను. రోడ్డుపై ఒక్క కాగితం కూడా కనపడకుండా శుభ్రం చేస్తాము. నేను సమైక్యాంధ్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో చెత్తను సేకరించేందుకు సైకిళ్లు ఇచ్చి రెండు మూడు కిలోమీటర్లకు ఒక మనిషిని పెట్టాను. మైదుకూరు, పక్కనున్న పల్లెల్లో 12 కిలోమీటర్లలో రోడ్లు వేస్తాము. మైదుకూరును ఒక మోడల్‌గా తీసుకుని నూటికి నూరుశాతం వాటర్ ప్లాంట్లు పెట్టేందుకు చర్యలు తీసుకుంటాము. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరు అందిస్తాము. ఇందుకోసం రూ.90 కోట్ల మంజూరు చేస్తున్నాము. పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో 3 సెంట్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేరుస్తాం. సూర్య ఘర్‌లో భాగంగా ప్రతి ఇంటిపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చు. నేను అవకాశాలు కల్పిస్తా.. మీరు సద్వినియోగం చేసుకోవాలి. ఇంటింటికీ ఇంటర్నెట్ ఉండాలి. సెల్ ఫోన్ ఉండాలి. ఈ నెలాఖరున వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తెస్తున్నాను. కూటమి ప్రభుత్వ గెలుపుతో ఏపీకి మంచి రోజులు వచ్చాయి. కేంద్ర సహకారంతో ఏపీ అభివృద్ధి బాట పట్టింది. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.









BINTIX










NSG
COMMANDO


ecolostic
ASTIC PRODUCT PRIVATE LTD.









# ఎన్టీఆర్ స్ఫూర్తితో..

# పేదరికంలేని సమాజం

మైదుకూరు (చైతన్య రథం): 'తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్య'మని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికంలేని సమాజాన్ని సాధిస్తామన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళి అర్పించారు.

- సాధన దిశగా వేగంగా అడుగులేస్తున్నాం..
- కష్టాల్లోవున్న ఏపీని కేంద్రం ఆదుకుంది
- మోదీ నాయకత్వంలో అగ్రగామిగా భారత్
- వైసీపీకి తెలిసింది.. కేవలం కథలు చెప్పడమే
- సీమ రైతు మీసం మెలేసే రోజొస్తుంది..
- సీమ ప్రజల దాహార్తి తీర్చిన ఎన్టీఆర్..
- రాజకీయాలకు ఆయన కొత్త నిర్వచనమిచ్చారు
- వర్ధంతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నివాళి



## రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్

రాజకీయాలకు కొత్త నిర్వచనమిచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారు. కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైంది. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. ఢిల్లీని గడగడలాడించి, తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వమంటే పాలకులు కాదు, సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. దేశ చరిత్రలో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారు. ఇవాళ దేశమంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతుంది కానీ, ఆనాడే పేదలకు రూ.2కే కేజీ బియ్యం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదలకు రూ.35 పింఛను ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు రూ.4 వేలు పింఛను ఇస్తున్నాము. పేదలకు పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచాడంటే ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారు. క్రమశిక్షణతో జీవించారు. ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారు. రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు. మనకు రాముడు, శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే' అని చంద్రబాబు అన్నారు.

## సంక్షేమానికి నిర్వచనం ఎన్టీఆర్

ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. రాజకీయాల్లో రాణించాలని మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆరే. ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. కర్షక, కార్మిక, మైనారిటీ సోదరులకు సంక్షేమం అందించారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికంలేని సమాజం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. ఆనాడు ఎన్టీఆర్ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎండిపోయిన ప్రాంతానికి సాగు నీరందించేందుకు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కడప జిల్లాలో గండికోట ఎన్టీఆర్ చలవేనని చంద్రబాబు గుర్తు చేశారు.

## వైసీపీ నేతలకు తెలిసింది కథలు చెప్పడమే

కడప జిల్లా వైసీపీ నేతలు కథలు చెప్పారే కానీ చేసిందేమీ లేదని చంద్రబాబు దుయ్యబట్టారు. 'టీడీపీ చేసిన అభివృద్ధి మినహా వారు ఏమీ పట్టించుకోలేదు. నీటి పారుదల ప్రాజెక్టులు కట్టింది టీడీపీనే. భవిష్యత్‌లో కడప జిల్లా హార్టికల్చర్ హబ్‌గా తయారవుతుంది. వరికంటే పండ్ల తోటలు వేసుకుంటే నాలుగింతలు లాభం వస్తుంది. అరటి, కమలా తోటలకు ప్రాధాన్యత ఇచ్చాం. మైక్రో ఇరిగేషన్ కి 90 శాతం సబ్సిడీ ఇస్తే దాన్నీ తీసేశారు. మేము వచ్చాక మళ్లీ సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టాము. ఒకప్పుడు కడపలో ముఠా కక్షలుండేవి. ముఠాలను పూర్తిగా అణిచివేసిన పార్టీ తెలుగుదేశం. కడప ఎయిర్ పోర్టుకు రూ.250 కోట్లతో టన్నెల్ కడుతున్నాము. అప్పట్లో నేనే రన్ వే, నైట్ ల్యాండింగ్ సౌకర్యం కల్పించాను. గత ఐదేళ్లో ఒక్క ఫ్లైట్ రాలేదు. ఇకపై కడప ఎయిర్ పోర్టునుంచి ఎక్కడికైనా వెళ్లిరావచ్చు. ప్రపంచంలోనే అందమైన ప్రదేశాల్లో గండికోట ఒకటి. ఈ ప్రాంతాన్ని టూరిజం కోణంలో అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. గండికోటకు కేంద్రం ఇప్పటికే రూ.80 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తాము. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు విషయంపై ఆలోచన చేస్తాను. గత పాలకులు ఐదేళ్లు మాటలు చెప్పారు. రాజోలి ఆనకట్టకు ఒక తట్ట మట్టి వేయలేదు. రాజోలిబండ ఆనకట్ట అభివృద్ధి చేసి 90 వేల ఎకరాలకు నీరందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## సీమ రైతు మీసం తిప్పే రోజు దగ్గర్లోనే ఉంది

ఏపీ జీవనాడి పోలవరం. 4వేల టీఎంసీ గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. నేను ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రాయలసీమలో ప్రాజెక్టులను నీటితో నింపాను. పోలవరం నుంచి 300 టీఎంసీ నీరు సీమకు వస్తే ఇక్కడి ప్రగతి పరుగులు పెడుతుంది. గత ప్రభుత్వం పోలవరాన్ని గోదావరిలో ముంచేసింది. రూ.12,157 కోట్లు కేంద్రం ఫేజ్ వన్ కింద ఇవ్వడంతో డయాఫ్రం వాల్ ప్రారంభించాం. రెండేళ్లలో పోలవరం పూర్తిచేస్తాం. ఇప్పటికే పోలవరంతో కృష్ణా అనుసంధానించాం. కృష్ణా డెల్టాలో వాడే నీరు శ్రీశైలం ద్వారా సీమకు అందించాం. రాబోయే రోజుల్లో పోలవరం- బనకచర్ల అనుసంధానం చేయగలిగితే గేమ్ ఛేంజర్ అవుతుంది. బనకచర్ల వరకూ నీరు తీసుకురావడం నా జీవితాశయం' అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

## రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చేయూత

కేంద్రం సాయంతో ఏపీ అభివృద్ధి పట్టాలెక్కింది. ఏపీ ప్రజలు 21 పార్లమెంటు సీట్లు గెలిపించారు. వెంటిలేటర్‌పై ఉన్న ఏపీకి కేంద్రం ఆక్సిజన్ అందించింది. అమరావతి పనులు జరుగుతున్నాయి. పోలవరం పనులు వేగవంతయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వచ్చింది. రూ.50 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను మూడేళ్లలో పూర్తిచేస్తాం. రూ.70 వేల కోట్లతో రైల్వే లైన్లు వేస్తున్నారు. 12.94 శాతం వృద్ధి రేటు సాధించాము. దీన్ని 15 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము. టీడీపీకి ఒక చరిత్ర ఉంది. నేషనల్ ఫ్రంట్‌ను ఎన్టీఆర్‌ను అధికారంలోకి తెచ్చారు. ఎన్డీఏ కన్వీనర్‌గా నేను ఇద్దరు ప్రధానుల నియామకంలో ముఖ్యపాత్ర పోషించాను. ఎన్డీయే వన్‌లో వాజ్‌పేయికి సహకరించి సమైక్యాంధ్రను అభివృద్ధి చేశాము. ఎన్డీఏ-2లో ప్రధాని మోదీ నాయకత్వంలో పనిచేశాము. ఇప్పుడూ పనిచేస్తున్నాము. నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుంది. తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉండాలనేది నా సంకల్పం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి నారా లోకేష్ పెద్ద పీట

కోటి సభ్యత్వాలతో టీడీపీ రికార్డు సృష్టించిందని చంద్రబాబు ప్రకటించారు. నారా లోకేష్ టీడీపీ జాతీయ కార్యదర్శి అయ్యాక కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. 'రూ.130 కోట్లు కార్యకర్తల బీమా, సంక్షేమానికి వెచ్చిస్తున్నారు. మిమ్మల్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాము. తెలుగుదేశం కార్యకర్తలు నాకు ప్రాణ సమానం. అవినీతిపై ప్రశ్నించిన ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను బలితీసుకున్నారు. ఆ కార్యకర్తల స్ఫూర్తి తెలుగుదేశానికి శ్రీరామరక్ష. నేను ఏ పనిచేసినా ముందుగా కార్యకర్తల గురించి ఆలోచన చేస్తాను. ఎన్టీఆర్ స్ఫూర్తితో కార్యకర్తలు ఇంకా వేగం పెంచాలి. మొన్నటి ఎన్నికల్లో ఒక చరిత్ర సృష్టించాం. కడప జిల్లాలోనూ 10కి ఏడు గెలిచాం. కడప పార్లమెంటులో 7కి ఐదు గెలిచాం. ఇంకొంచెం కష్టపడితే కడప పార్లమెంటు స్థానం కూడా మనకే దక్కేది. ఈసారి ఎన్నికల్లో కడప జిల్లాలో 10కి 10 సీట్లు గెలవాలి. గడిచిన ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. విర్రవీగిన నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్టీఆర్ మరణించి 29ఏళ్లయినా ఆయనపై ప్రజల్లో అభిమానం అలాగే ఉందంటే ఆయన చేసిన మంచి పనులు కారణం. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కార్యకర్తలు... పేదరికంలేని సమాజం కోసం నిరంతరం పనిచేస్తామని సంకల్పం చేయాలి. శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో కడపలో 6 నెలల్లో పార్టీ కార్యాలయం పూర్తిచేస్తాం. ఆగస్టు 15 నాటికి కడపలో పార్టీ ఆఫీస్ ప్రారంభిస్తాము. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మైదుకూరులో ప్రారంభిస్తున్నా ము. ప్రతి నెలా 3వ శనివారం రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం జరుగుతుంది. మన ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆలోచనలు బాగుంటాయి. అందరం కలిసికట్టుగా స్వచ్ఛాంధ్ర సాధిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

# చంద్రబాబు నివాసానికి కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షా

## సాదర స్వాగతం పలికిన బాబు, పవన్, లోకేష్






అమరావతి (చైతన్య రథం): కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షా కొద్దిసేపటి క్రితం విజయవాడకు చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమిత్ షాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమిత్ షాతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. అమిత్ షాకు ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు విందు ఏర్పాటు చేశారు. విందుకు పురందేశ్వరి, పలువురు కూటమి నేతలు హాజరయ్యారు. విందు అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చంద్రబాబు, అమిత్ షా చర్చించే అవకాశం ఉంది. రాత్రికి విజయవాడలోని ప్రైవేట్ హోటల్‌లో బస చేయనున్న అమిత్ షా, నేడు జరగనున్న ఎన్డీఆర్ఎఫ్ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొంటారు. నేటిమధ్యాహ్నం గన్నవరం నుంచి తిరిగి అమిత్ షా ఢిల్లీ వెళ్లనున్నారు.

### హృదయపూర్వక స్వాగతం

రాష్ట్రానికి వచ్చిన అమిత్ షాకు విమానాశ్రయంలోనే హృదయపూర్వక స్వాగతం పలికారు ఐటీ మంత్రి నారా లోకేష్. రాష్ట్ర విపత్తు నిర్వహణ బలోపేతానికి అమిత్ షా పర్యటన దోహద పడుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. నేడు జరిగే ఎన్‌డీఆర్ఎఫ్ రైజింగ్ డే వేడుకల కోసం తానూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. విమానాశ్రయంలో అమిత్ షాను పలువురు రాష్ట్ర మంత్రులూ కలిసి సాదర స్వాగతం పలికారు.





# దావోస్‌లో 'బ్రాండ్ ఏపీ'

- నేడు దావోస్ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఢిల్లీనుంచి జ్యూరిచ్‌కు సీఎం బృందం పయనం..
- ప్రపంచ వ్యాపార దిగ్గజాలతో కీలక సమావేశాలు
- కొత్త పాలసీలు, రాష్ట్ర అనుకూలతలపై ప్రజంటేషన్
- పెట్టుబడిదారులకు ఆహ్వానం పలకనున్న సీఎం
- నాలుగు రోజుల పర్యటన రాష్ట్రానికి కీలకం
- సెషన్స్, చర్చా కార్యక్రమాలతో సీఎం బిజీ బిజీ

అమరావతి (చైతన్యరథం): బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు వెళుతున్నారు. ప్రపంచ వ్యాపార దిగ్గజాలు పాల్గొనే ఈ సదస్సులో పాలు పంచుకోవడం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టే ప్రయత్నం చేయాలని నిర్ణయించుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సీఎం చంద్రబాబు పలు రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. దేశానికి సంబంధించి పలు దిగ్గజ సంస్థలతో పాటు గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు కూడా ఇప్పటికే ఏపీలో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పారిశ్రామిక దిగ్గజాలతో ఉన్న పరిచయాలు, గతంలో సాధించిన విజయాల నేపథ్యంతో 7 నెలల కాలంలోనే పెద్ద సంఖ్యలో పెట్టుబడుల వచ్చాయి. ముఖ్యంగా పారిశ్రామిక వేత్తల్లో నమ్మకాన్ని కల్గించిన చంద్రబాబు పెట్టుబడుల విషయంలో ఒక పాజిటివ్ వాతారణాన్ని తీసుకురాగలిగారు. దీంతో దేశంలోని ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటి వరకు రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటిలో కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే శంకుస్థాపనలు కూడా జరిగాయి. రానున్న రోజుల్లో అర్సెల్లార్ మిత్తల్ స్టీల్ పరిశ్రమ, బిపిసిఎల్ వంటి ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభ మవుతున్నాయి.

### జాబ్ ఫస్ట్ విధానం

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పన టాస్క్ ఫోర్స్ కు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టు బడుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల పోటీని తట్టుకుని నిలబడేందుకు ప్రభుత్వం దాదాపు 15కు పైగా కొత్త పాలసీలను ప్రకటించింది. జాబ్ ఫస్ట్ పేరుతో తెచ్చిన ఈ కొత్త పాలసీతో పెట్టుబడుదారులను ఆకర్షిస్తోంది. ఇండస్ట్రియల్ డెవల్మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్, ప్రైవేటు పార్క్, క్లీన్ ఎనర్జీ, సెమికండ్టర్, డ్రోన్, డాటా సెంటర్, స్పోర్ట్స్, టూరిజానికి పరిశ్రమ హెూదా వంటి నిర్ణయాల ద్వారా పెట్టుబడుల కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఈ అంశాలను దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ప్రముఖంగా ప్రస్తావించి పెట్టుబడుల కోసం నెట్వర్క్ చేయాలనేది ముఖ్యమంత్రి ఆలోచనగా ఉంది. రాష్ట్రంలో ఉన్న మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ రాయితీలు, సమర్ధవంతమైన నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించేందుకు సీఎం దావోస్ పర్యటనను వేదికగా చేసుకుంటున్నారు.

### రాత్రి ఢిల్లీ నుంచి జ్యూరిచ్‌కు సీఎం బృందం

ఇందులో భాగంగా అమరావతి నుంచి దావోస్ ప్రర్యటనకు వెళ్తున్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి ముందుగా ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ నుంచి అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో బయలుదేరి తన బృందంతో జ్యూరిచ్‌కు వెళ్తారు. ముందుగా జ్యూరిచ్‌లోని భారత రాయబారితో భేటీ అవుతారు. అనంతరం హిల్టన్ హెూటల్‌లో పదిమంది పారిశ్రామిక వేత్తలతో సమావేశమవుతారు. అక్కడి నుంచి హెూటల్ హయత్‌లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు డయాస్పోరా పేరుతో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడుల గురించి వారితో చర్చిస్తారు. ఏపీని ప్రమోట్ చేయడం, పెట్టుబడులకు వారిని ఆహ్వానించడంపై సమావేశంలో చర్చిస్తారు. అక్కడ నుంచి 4 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించి దావోస్ చేరుకుంటారు. తొలిరోజు రాత్రి పలువురు పారిశ్రామిక వేత్తలతో డిన్నర్ మీటింగ్‌లో సీఎం పాల్గొంటారు. తరువాత అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్‌తో జరిగే ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. తొలి రోజు సమావేశాలు ముగించుకుని హెూటల్‌కు చేరుకుంటా రు. రెండవ రోజు సీఐఐ సెషన్‌లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చలో పాల్గొంటారు. తరువాత సోలార్ ఇంపల్స్, కోకకోలా, వెల్ స్పన్, ఎల్జీ, కార్ల్స్‌బర్గ్, సిస్కో, వాల్‌మార్ట్ ఇంటర్ నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ తదితర సంస్థల సీఈవోలు, ఛైర్మన్‌లతో సమావేశమవుతారు. యుఏఈ ఎకానమీ మినిస్టర్ అబ్దుల్లా బిన్‌తో సీఎం సమావేశం అవుతారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహిస్తున్న ఎనర్జీ ట్రాన్సిషన్, వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్ అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొంటారు. అనంతరం ది నెక్ట్స్ వేవ్ పయొనీరింగ్ ది బ్లూ ఎకానమీ ఆఫ్ టుమోరో అనే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. రెండో రోజు ఈ భేటీలతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో పాల్గొంటారు. బ్లూమ్‌బర్గ్ వంటి మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా ఏపీ పాలసీల గురించి వివరిస్తారు. మూడవ రోజు కూడా పలువురు బిజనెస్ టైకూన్‌లతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికి పైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొంటారు. నాలుగవ రోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్‌కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి వస్తారు. షెడ్యూల్ మీటింగ్స్‌తో పాటు, నాలుగు రోజుల సమయంలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది. సీఎం బృందంలో పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఐటీ మంత్రి నారా లోకేష్‌తో పాటు ఇండస్ట్రీస్ శాఖ అధికారులు, ఈడీబీ అధికారులు ఉన్నారు. నాలుగు రోజుల దావోస్ పర్యటనలో బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో పెద్ద ఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు సీఎం తపన పడుతున్నారు. దెబ్బతిన్న బ్రాండ్ పునరుద్ధరణతో మళ్లీ రాష్ట్రానికి దేశ, విదేశీ పెట్టుబడులు తేవాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తండ్రీ తనయులు తదేక దీక్షతో ప్రయత్నాలు చేస్తున్నారు. వారి సంకల్పం సిద్ధించడానికి ఈ పర్యటన దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

చైతన్యరథం



## ఎన్టీఆర్ అంటే మూడక్షరాలు కాదు..

# అదో ప్రభంజనం!

- తెలుగుజాతికి గర్వకారణం
- భారతరత్న కోసం ప్రయత్నిస్తున్నాం... వస్తుంది
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ఏపీలో సంక్షేమ పథకాలు
- ఎన్టీఆర్ ఘాట్‌లో మంత్రి నారా లోకేష్ ఘన నివాళి



హైదరాబాద్ (చైతన్యరథం): ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదు... తెలుగుజాతి చరిత్రలో ఓ ప్రభంజనం అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభివర్ణించారు. సినిమాల్లో, రాజకీయాల్లో నెం.1గా నిలచిన వ్యక్తి.. అన్నిరకాల సినిమాలుచేసి తనదైన ముద్రవేశారు.. రాజకీయాల్లోకి వచ్చిన 9నెలల్లో ప్రభంజనం సృష్టించి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో తల్లి భువనేశ్వరితో కలిసి మంత్రి నారా లోకేష్ శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అమర్ రహే, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ఎన్టీఆర్ ఘాట్ మారుమోగింది. అనంతరం ఘాట్ వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. తరువాత మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు తలెత్తుకు తిరిగేలా చేశారన్నారు. ఆనాడు తెలుగువారంటే మదరాసీలు అనే వారు. ఆ పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్ తెలుగుజాతి గర్వించే విధంగా మనగళాన్ని ఢిల్లీలో విన్పించారు. ఆయనను అన్యాయంగా బర్తరఫ్ చేస్తే తెలుగుజాతి యావత్తు ఏకతాటిపైకి వచ్చి పోరాడి తిరిగి ముఖ్యమంత్రిని చేశారని మంత్రి లోకేష్ డిమాండ్ చేశారు. ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించాలనే డిమాండ్ ఉంది, దీనిపై కేంద్రంతో మాట్లాడుతున్నాం, తప్పనిసరిగా ఇస్తారని ఆశిస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు.

### ఏపీలో అభివృద్ధి గాడిన పడుతోంది

ఒకవ్యక్తితో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ... ఈనాడు కోటిమంది సభ్యులుగల కుటుంబంగా మారడం గర్వంగా ఉంది. ఏ ఆశయాలతో అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారో ఆ ఆశయాల కోసం అందరం కలసికట్టుగా కృషిచేస్తాం. తెలుగువారు ఎక్కడున్నా వారు ఉన్నతస్థానంలో ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తాం. మేము కొన్నిసార్లు పొరపాటు నిర్ణయాలు తీసుకున్నా కార్యకర్తలే మమ్మల్ని దారిలో పెడతారు. గత ఏడునెలలుగా చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి తిరిగి గాడిలో పడింది, నిర్మాణాత్మకంగా, అర్థవంతంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళతాం. అటు ఏపీ, ఇటు తెలంగాణా రాష్ట్రాలు తెలుగుజాతి కోసం కలసికట్టుగా పనిచేయాలని కోరుకుంటున్నాం. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అని ఉమ్మడి రాష్ట్రంలో అందరూ కలిసికట్టుగా పోరాడి సాధించుకున్నాం. గతంలో వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నపుడు ప్లాంటు నిర్వహణ కష్టంగా మారితే నాడు చంద్రబాబు, ఎర్రన్నాయుడు చొరవ తీసుకుని విశాఖ ఉక్కును కాపాడుకున్నారు. నేడు విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి సీఎం చంద్రబాబు, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కుమారస్వామి ఉమ్మడిగా చర్చించి రివైవల్ ప్యాకేజి ప్రకటించారు. రాష్ట్రప్రభుత్వం పవర్, వాటర్ సబ్సిడీ ఇచ్చి విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు అన్నివిధాలా సహాయ, సహకారాలను అందిస్తోంది. విశాఖ ఉక్కు ఏపీకి వ్యూహాత్మకమైన ఆస్తి, దానిని కాపాడుకునేందుకు అన్నివిధాలా ప్రయత్నించి ఏడునెలల్లో నిధులు సాధించుకున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### తెలంగాణాలో పార్టీని పునర్నిర్మిస్తాం

ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదల కోసం కిలో 2రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు. పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమానహక్కు వంటి సంస్కరణలు తీసుకువచ్చారు. అన్న ఎన్టీఆర్ తీసుకువచ్చిన సంస్కరణలు కేవలం ఆకలి తీర్చడానికే కాదు, పేదలకు పక్కాగృహ నిర్మాణం, జనతావస్త్రాల పథకాలను తెచ్చారు. వాటిని మేం ముందుకు తీసుకెళ్తున్నాం. ఇప్పుడు కాలం మారింది, మారిన అవసరాలను పరిగణనలోకి తీసుకొని కొత్త పథకాలను ఏపీలో అమలు చేస్తున్నాం. అన్ కండీషనల్‌గా మేము ఎన్డీఎలో చేరాం. తెలుగుప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ స్ఫూర్తితో మేం అహర్నిశలు పనిచేస్తున్నాం. తెలంగాణాలో పార్టీలో పునర్నిర్మాణం చేయాల్సి ఉంది. స్వచ్ఛందంగా ప్రజలే వచ్చి 1.60 లక్షలమంది సభ్యత్వం తీసుకున్నారు. గతంలో తెలంగాణాలో అత్యధిక సభ్యత్వం ఉండేది. తెలుగుదేశం పార్టీపై తెలంగాణా ప్రజల్లో ప్రేమ, అభిమానాలు ఉన్నాయి. తెలంగాణాలో పార్టీ పునరుజ్జీవనానికి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మంత్రి లోకేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా టీడీపీ సీనియర్ నేతలు బక్కని నరసింహులు, అరవిందకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.









# మహనీయుడు ఎన్టీఆర్

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి (చైతన్య రథం): తెలుగు జాతిని అగ్రపథాన నిలిపేందుకు అహరహం కృషి చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఈమేరకు శనివారం ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు" అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది... నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళు లర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో... "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మహనీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని... తెలుగు జాతిని నెంబర్‌వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ... ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను' అని పేర్కొన్నారు.



# ఎన్టీఆర్ సేవలు మరువలేనివి



- ఆయన ఆశయాలను కొనసాగించేందుకే ట్రస్ట్ ఏర్పాటు
- ప్రజాసేవలో అందరికంటే ముందుంటాం
- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టీకరణ
- దివంగత నేతకు ఘనంగా నివాళి

హైదరాబాద్ (చైతన్యరథం): ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కొనియాడారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహా నటుడు ఎన్టీఆర్, రాజకీయరంగంలోనూ చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఎన్టీఆర్ సేవలను ముందుకు తీసుకెళ్లేందుకే ఎన్టీఆర్ ట్రస్టును ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో అందరికంటే ముందుంటామని స్పష్టం చేశారు. ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఆయనకు శనివారం భువనేశ్వరి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రతి వర్ధంతికి లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు, మరొకరి జీవితంలో సంతోషాన్ని ఇస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ట్రస్టుకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తాన్ని అందించామని చెప్పారు. హైదరాబాద్ చర్లపల్లిలోని ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్లో విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, భోజనం కల్పిస్తున్నామని తెలిపారు. మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందిస్తున్నామని చెప్పారు. కరోనా, తుపాన్ల సమయంలో అనేక సేవలు అందించామని వెల్లడించారు.

# మరణం లేని మహాపురుషుడు ఎన్టీఆర్

- నటుడిగా, నాయకుడిగా ఆయనకు ఆయనే సాటి
- కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి పుట్టిన పార్టీ టీడీపీ
- పాలనను ప్రజల దగ్గరకు తీసుకెళ్లిన ప్రజానాయకుడు
- ఎన్టీఆర్ తనయుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాళి



హైదరాబాద్ (చైతన్యరథం): నటనలో ఎన్నో ప్రయోగాలు చేసిన నటనా దురంధరుడు ఎన్టీఆర్ అని ఆయన తనయుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కొనియాడారు. తరువాత రాజకీయాల్లోకి వచ్చిన ఆయన ఆ రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద బాలకృష్ణ ఆయనకు నివాళులు అర్పించారు. ఆయనతో పాటు నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని, ఇతర కుటుంబ సభ్యులు కూడా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. పేదలకు ఎంతగానో ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశ పెట్టారన్నారు. ఆయనతోనే తెలుగువారిలో రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. ఎన్టీఆర్ అంటేనే నటనకు నిర్వచనం.. నవరసాలకు అలంకారమని కొనియాడారు. నటుడిగా, నాయకుడిగా ఎన్‌టీఆర్ ఆయనకు ఆయనే సాటి అని పేర్కొన్నారు. తెలుగు రాజకీయాలు ఎన్టీఆర్‌కు ముందు.. తర్వాత అనే విధంగా మారాయన్నారు. ఆయన తెచ్చిన పథకాలనే ఇప్పటికీ ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, వివిధ వర్గాలకు ఎన్టీఆర్ దైవ సమానంగా నిలిచారని చెప్పారు. ఆయన ఒక వర్సిటీ.. జాతికి మార్గదర్శకమని చెప్పారు. ఎన్టీఆర్ లాంటి వారికి మరణం ఉండదని పేర్కొన్నారు. ఎన్టీఆర్ అంటే యువతకు ఆదర్శం. ప్రజల వద్దకు పాలన కోసం ఎన్‌టీఆర్ ఎన్నో సంస్కరణలు తెచ్చారని తెలిపారు. నాడు మండల వ్యవస్థను తీసుకొచ్చి పాలనను ప్రజలకు దగ్గర చేశారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం తీసుకొచ్చారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించారు. తెలుగువారి గుండెల్లో ఆయన చిరస్మరణీయంగా నిలిచిపోయారు. యువత, డాక్టర్లు, ఇంజనీర్లను ఎంతోమందిని ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తీసుకువచ్చారని బాలకృష్ణ గుర్తుచేశారు. కార్యకర్తలను నాయకులుగా తయారుచేసింది కూడా ఎన్టీఆర్ మాత్రమేనన్నారు.



కాగా తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని నందమూరి రామకృష్ణ అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన 9 నెలల్లోనే ప్రభంజనం సృష్టించి, ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించిన ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారన్నారు. ప్రాంతాలు వేరైనా తెలుగువారంతా ఒకటేనని ఎన్టీఆర్ చాటారన్నారు.



# ఎన్టీఆర్ నాకు నిత్య స్ఫూర్తి

**- మంత్రి లోకేష్**

అమరావతి (చైతన్యరథం): యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతి రూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మ గౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగు దేశం పార్టీ నిర్మితమైంది. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లని నినదించారు. కోట్లాది హృదయాల్లో కొలువైన మా తాత.. నాకు నిత్యస్ఫూర్తి. ఆయన వర్ధంతి సందర్భంగా ఇవే నా ఘన నివాళులు అని మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఆదర్శనీయుడు ఎన్టీఆర్

**- ఉప ముఖ్యమంత్రి పవన్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): దివంగత ఎన్టీఆర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొనియాడారు. ఆ మహాపురుషుడి 29వ వర్ధంతి సందర్భంగా పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. ఎన్టీఆర్ నటజీవితం స్ఫురణకు వస్తే ఆయన అభినయించిన పాత్రలు కళ్లముందు మెదులుతాయి. ఆయన రాజకీయ జీవితం తలుచుకుంటే ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు గుర్తుకువస్తాయి. సమాజంపై అంతటి బలీయమైన ముద్ర వేసిన నందమూరి తారక రామారావు



తెలుగువారు కావటం మొత్తం తెలుగుజాతికే గర్వకారణం. ఆయ న నట జీవితం, రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం, ఆచరణీయమని పవన్ అన్నారు.

చైతన్యరథం

# తెలుగుజాతి గుండెల్లో దేవుడు ఎన్టీఆర్



- సంక్షేమ పథకాలతో పేదల కడుపునింపారు
- కూడు, గూడు, గుడ్డ నినాదంతో పాలించారు
- అందుకే అన్నగా చిరస్థాయిగా నిలిచిపోయారు
- వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ భవన్‌లో నివాళి
- పాల్గొన్న మంత్రులు, నాయకులు, కార్యకర్తలు
- స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పార్టీ శ్రేణులు

మంగళగిరి(చైతన్యరథం): స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల లు వేసి మంత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మంత్రులు, నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు" అని నమ్మి అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నా రు. సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాతేనని తెలిపారు. రూ.2కే కిలోబియ్యం ఇచ్చి పేదవాడి ఆకలి తీర్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్.. ఇళ్లు లేని పేదలకు పక్కా ఇళ్లు, పేద రైతులకు ఉచిత కరెంటు అందించారు. నిజాంపాలన కాలంలో పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు చేసి పేదలకు మేలు చేశారు.

ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉంచేందుకు మాండలిక వ్యవస్థను తీసుకొచ్చారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేసి తెలుగు ప్రజలు తమ గుండెల్లో చిరస్థాయిగా ఎన్టీఆర్ గుర్తుండిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్ ప్రజా శ్రేయస్సుకు, రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. జన్మభూమి కార్యక్రమంతో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులను ప్రజల వద్దకు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని గుర్తుచేశారు. వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ మూలన ఉన్నా తెలుగువారి కైనా 'అన్న' అనే పదం వినబడితే చాలు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫురణకు వస్తారు. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్. సామాన్యుడుకి సగం ధరకే జనతా వస్త్రాలు కట్టబెట్టిన అసమాన్యుడు. అట్టడుగు వర్గాల వారికి పక్కా ఇళ్లు కట్టించిన ప్రజా నాయకుడు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ నినాదంతో దేశానికి సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనీకుడు. తెలుగు సినీరంగంలో అగ్రశ్రేణి నటుడుగా.. దర్శకునిగా.. నిర్మాతగా ప్రజా హృదయా లను గెలుచుకున్న ఎన్టీఆర్ రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారని కొనియాడారు. భౌతికంగా మనకు దూరమైనా.. తెలుగుజాతి గుండెల్లో చిరంజీవిగా కొలువయ్యారని నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, దువ్వారపు రామారా వు, వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యో త్స్న, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, బ్రహ్మం చౌదరి, టీడీపీ నాయకులు మన్నవ సుబ్బారావు, మహిళ నాయకురాలు వందనాదేవి, టీడీపీ సీనియర్ నాయకులు ఎ.వి.రమణ, హస న్‌బాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.పి.సాహెబ్, మీడియా కోఆర్టినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొని నివాళులర్పించారు.











## ఎన్టీఆర్ వర్ధంతికి బాలు ఆర్టిస్ట్ చిత్ర నివాళి

హైదరాబాద్ (చైతన్య రథం): నందమూరి తారక రామారావు వర్ధంతిసందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్‌వద్ద నిర్వహించిన నివాళి కార్యక్రమంలో మరి యు ఫిల్మ్ ఛాంబర్ నందు నిర్వహించిన తారకరామం పుస్తక సమీక్ష సమాలోచన సభలో ప్రముఖ చిత్ర కారుడు బాలు ఆర్టిస్ట్ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రాల ప్రదర్శన ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. ఆర్టిస్టు బాలు తన పెయింటింగ్స్‌తో ఎన్టీఆర్ పోషించి న పౌరాణిక పాత్రలను అద్భుతంగా చిత్రీకరించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన అనంతరం చిత్ర ప్రదర్శనను ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్, పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ తిలకించి ఆర్టిస్టు బాలు కృషిని ప్రశంసించారు. ఈ ప్రదర్శన ఎన్టీఆర్ అభిమానులు, కళాప్రియులకు ఆనందాన్ని కలిగించింది. ఎన్టీఆర్ జీవితాన్ని స్మరించుకోవడం అర్థవంతమైనదని నిర్వాహకులు పేర్కొన్నారు.





# స్వచ్ఛత.. ప్రజల జీవన విధానం కావాలి

- చెత్త నిర్వహణ పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదు
- ప్రతి ఇంటి నుంచీ చెత్త రహిత సమాజం ఆలోచన పుట్టాలి
- ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' పక్కాగా నిర్వహించాలి
- వికసిత్ భారత్‌లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ



గుంటూరు (చైతన్యరథం): స్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానంలో భాగం కావాలి.. శుభ్రత అనేది ప్రజల ఆలోచనకు ప్రతిరూపం కావాలి.. కేవలం పారిశుద్ధ్య కార్మికులకో, క్లాప్ మిత్రలకో మాత్రమే బాధ్యత ఉందనుకోవద్దు.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛతను కాపాడటం అనేది మన అందరి బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విలేకరులతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 2047 -వికసిత్ భారత్ లో స్వచ్ఛత అనేది అత్యంత ప్రధానమైన అంశం. కరోనా సమయంలో పారిశుద్ధ్య నిర్వహణకు, స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చాం. అప్పుడు పాటించిన క్రమశిక్షణ అందరిలో మళ్లీ రావాలి. స్వచ్ఛత, పరిశుభ్రత అనేది మనందరి జీవితంలో ఓ భాగం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. భవిష్యత్తులో చెత్త కనిపించని భారతదేశం సాకారం కావాలని ఆకాంక్షించారు.

### చెత్త నుంచి సంపద సృష్టి

చెత్తను వేరు చేసి, దాన్ని మళ్లీ పునర్వియోగం కోసం ఉపయోగించడం ద్వారా సంపదను సృష్టించవచ్చు. చెత్తే కదా.. దానిని ఏం చేస్తాం అనే భావన కాకుండా, పునర్వినియోగానికి పనికొచ్చే చెత్తను ఇంట్లోనే వేరు చేయాలి. చెత్త నుంచి సంపదను సృష్టించాలి. అలాగే చెత్త ద్వారా విద్యుత్ ప్లాంటు నిర్వహణ, వర్మీ కంపోస్టును తయారు చేసేందుకు సైతం స్థానిక పరిస్థితులను ఆధారంగా చేసుకొని స్థానిక సంస్థలు ప్రణాళిక రూపొందించుకోవాలి. ఇంట్లోనే చెత్తను వేరు చేయడం, నిర్మూలించే కార్యక్రమం జరిగినపుడే చెత్త ఉత్పత్తి తగ్గుతుంది. ప్రజల్ని నిత్యం జాగురూకుల్ని చేయడం, చైతన్యం తీసుకురావడం దీనిలో ప్రధానమైన భాగం. ఇందుకోసం అధికారులు పూర్తి స్థాయి కార్యక్రమాన్ని రూపొందించాలి. ఇటీవల జరిగిన కేబినెట్ లో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం ఇకపై నిరంతరాయంగా జరుగుతుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించాలి. ప్రజల్ని సైతం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

### బయో వ్యర్థాల నిర్వహణపై దృష్టి

ఆస్పత్రుల నుంచి వచ్చే బయో వ్యర్థాల నిర్వహణపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో మాట్లాడి వాటి నిర్వహణపై దృష్టిపెడతాం. కచ్చితంగా బయో వ్యర్థాల నిర్వహణ అనేది స్వచ్ఛతలో అత్యంత కీలకం. స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకోవటంతోపాటు, ప్రత్యేక ప్రణాళికతో వీటి నిర్వహణ చేపడతాం. వీటి వల్ల కాలుష్యం ఎక్కువ అవుతుంది. అది మానవ ఆరోగ్యానికి మంచిది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వీటి నిర్వహణకు ఆస్పత్రుల్లోనే ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని బయో వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారిస్తాం. క్లాప్ సిబ్బందికి వేతనాల విషయం కూడా నా దృష్టికి వచ్చింది. దీనిపై కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి వారి వేతనాలు పెంచేలా ప్రయత్నం చేస్తాం. పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అమూల్యమైనవి. వారిని గౌరవించుకోవడం ప్రజలందరి బాధ్యతగా గుర్తించాలని పవన్ అన్నారు.

### సంపద సృష్టికేంద్రాల పరిశీలన

తొలుత నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను పవన్‌కు అధికారులు చూపించారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు విషపూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు.

### పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సత్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించి స్వయంగా నడిపారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి విడతగా గ్రామ స్థాయిలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్‌పై ప్రచార భేరి!

- ఏపీ వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయం
- ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్‌కు సిద్ధమైన ప్రభుత్వం
- దాదాపు 50 వేల మందికిపైగా అనుమానిత క్యాన్సర్ బాధితుల గుర్తింపు
- రోగులకు ప్రభుత్వాస్పత్రుల్లో ఉచిత చికిత్సకు ఏర్పాట్లు
- క్యాన్సర్ సంపూర్ణ నివారణే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఏటా దాదాపు 40 వేల మందికి పైగా ప్రాణాలను బలి తీసుకుంటున్న క్యాన్సర్ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. గతేడాది నవంబర్ 14 నుండి ప్రారంభమైన స్క్రీనింగ్ పది నెలల పాటు కొనసాగుతుంది. డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్యసేవ ద్వారా క్యాన్సర్ చికిత్సలకు 2019-20లో రు.217 కోట్లు ఖర్చు పెట్టగా, 2023-24 నాటికి అది రూ.624 కోట్లకు పెరిగిందని వైద్యఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

ఈ వ్యాధిని కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 18 సంవత్సరాల పైబడిన వారికి నోటి, రొమ్ము క్యాన్సర్, 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతోంది. విస్తృత స్థాయిలో చేపడుతున్న ఈ కార్యక్రమంలో 155 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 238 జిల్లా ఆస్పత్రుల నిపుణులు, 3,944 మంది వైద్యాధికారులు, 10,032 మంది సామాజిక ఆరోగ్యాధికారు(సిహెచ్ఓ)లు, 3,944 మంది ఎఎన్ఎంలు, 42 వేల మందికి పైగా సామాజిక ఆరోగ్య కార్యకర్తలు భాగస్వాములయ్యారు. ముందు సామాజిక స్థాయి స్క్రీనింగ్లో భాగంగా ఆశా కార్యకర్తలు క్యాన్సర్ వ్యాధి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తారు. ఎఎన్ఎం, సిహెచ్ఓలు అసాంక్రమిక వ్యాధుల (ఎన్సీడీ) సర్వేలు నిర్వహించి మహిళలు సర్వైకల్ పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహిస్తారు. ప్రాథమిక రోగ నిర్ధారణ కోసం బీపీ, ఆర్‌బీఎస్, హిమోగ్లోబిన్, నోటి, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారు. గ్రామీణ ఆరోగ్యకేంద్రం స్థాయిలో జరిపే స్క్రీనింగ్లో వైద్యాధికారులు అనుమానిత కేసులను పరిశీలించనున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను నిర్ధారించి చికిత్స అందచేస్తారు. అనుమానిత క్యాన్సర్ కేసులను ఉన్నత స్థాయి వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తారు. రోగ నిర్ధారణ కోసం బీపీ, ఆర్‌బీఎస్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం వీఐఏ పరీక్షతో పాటు హెచ్ఐవి, హెచ్‌సివి, హెచ్బిఎస్ఎజి వంటి వాటి కోసం వైరల్ మార్కర్ల పరీక్షలు నిర్వహించి నివారణ కోసం ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ (పీఓయూ)కు రిఫర్ చేస్తారు. అంకాలజీ యూనిట్ స్థాయిలో సూపర్ స్పెషలిస్ట్ సమక్షంలో రోగ నిర్ధారణ, చికిత్స అందిస్తారు. దీనికోసం రాష్ట్రంలో 17 పీఓయూలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో బయాప్సీ, రేడియాలజీ పద్ధతుల ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కీమో థెరపీ, రేడియేషన్ శస్త్రచికిత్సల వంటి వాటిని ప్రభుత్వ, అనుబంధ ఆస్పత్రుల్లో ఉచితంగా అందజేస్తారు. ఇప్పటి వరకూ దాదాపు 53,07,448 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 19,447 మంది నోటి క్యాన్సర్, 15,401 మంది రొమ్ము క్యాన్సర్, 17,373 మంది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానితులను గుర్తించారు. క్యాన్సర్ వ్యాధి సంపూర్ణ నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ప్రజలందరూ దీనిని వినియోగించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ కోరుతోంది.

చైతన్యరథం

# పక్షుల పండుగ ఆరంభం




- అట్టహాసంగా ఫ్లెమింగో ఫెస్టివల్ 2025
- ప్రారంభించిన పర్యాటక మంత్రి కందుల
- మూడురోజుల పాటు జరగనున్న ఉత్సవాలు
- సందర్శకులను కనువిందు చేస్తున్న వలస పక్షులు
- ఖండాంతరాలు దాటి విహంగ సోయగాలు
- పర్యాటక ప్రాంతాలతో అనుసంధానం, వసతులు
- ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు
- సాహస యాత్రలు, బోటింగ్, ఫొటోగ్రఫీ పోటీలు
- ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్న మంత్రి

సూళ్లూరుపేట(చైతన్యరథం): పక్షుల పండుగ ఫ్లెమింగో ఫెస్టివల్ ఉత్సవాలు శనివా రం ఉదయం సూళ్లూరుపేటలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 20 వరకు మూడురోజుల పాటు జరగనున్న ఉత్సవాలను పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జేసీ శుభం భన్సల్, మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్‌రెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా స్థానిక సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్ నుంచి జూనియర్ కళాశాల వర కు శోభయాత్రగా ర్యాలీ ప్రారంభించిన మంత్రి జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో బెలూ న్‌లను ఎగురవేశారు. తరువాత ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ప్రారంభించి ఉత్సవాలను ప్రారం భించి మాట్లాడారు. ఒక సంకల్పంతో ఒక ప్రాంతం తాలూకు కళా సాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే విజయశ్రీకి, అధికార యంత్రాంగాన్ని నడిపించిన కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఫ్లెమింగో పక్షు లు, నేలపట్టు ప్రాంతం, పులికాట్ సరస్సు అద్భుతంగా రెండో స్థానంలో ఉన్న సరస్సులు చూడటం కళ్లకు విందుగా ఉంటుందని తెలిపారు. ఫ్లెమింగో పక్షులు ఖండాతరాలు దాటి నాలుగైదు వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చి ఇక్కడ గుడ్లు పెట్టి వాటిని పొదిగి వాటికీ సంరక్షణ కల్పించి తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లిపోతూ ఉంటాయి. అటువంటి కనువిం దు అయిన కార్యక్రమానికి పులికాట్ సరస్సు అటకాని తిప్ప, నేలపట్టు ఆలవాలమని అన్నారు. బివిపాలెం వద్ద బోటింగ్ ఏర్పాటుతో పర్యాటకుల్ని కనువిందు చేయనుంద న్నారు. తక్కువ సమయంలో ఇంత భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు రాజకీయ నాయకులు, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇక్కడ మత్స్యకారు ల సమస్యల పరిష్కారానికి, ఇక్కడ పర్యాటక అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుం దని అన్నారు. టూరిజం ఇండస్ట్రీగా గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యాటక అభి వృద్ధికి కట్టుబడి ఉన్నారని అన్నారు. పీపీపీ మోడల్‌తో పాటు ఇప్పుడు మన ముఖ్యమంత్రి పీ4 మోడల్ మీద అందరూ పనిచేయాలని పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్‌ను తీసు కొచ్చారని చెప్పారు. అందులో భాగంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధిచేయడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈ రోజు రాకపోయి ఉంటే చాలా గొప్ప కార్యక్రమాన్ని మిస్ అయిన భావన కలిగి ఉండేదన్నారు. పర్యాటక అభివృ ద్ధితో యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఐదేళ్ల తర్వాత మళ్లీ ప్రారంభం

ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఐదేళ్ల తరువాత మళ్లీ మన ప్రాంతంలో జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.దీనికి ముఖ్యమంత్రి ప్రోత్సాహం,పర్యాటక మంత్రి సహాయ సహకారాలు అందించారని చెప్పారు. అలాగే జిల్లా కలెక్టర్ ఈ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించేలా కృషిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 18 నుంచి 20 వరకు ఈ ఫ్లెమింగో కార్యక్రమాలను నిర్వహించుకోనున్నామని, పులికాట్ సరస్సు, అటకాని తిప్ప, బి.వి.పాలెం బోటింగ్ తదితర టూరిస్ట్ ప్రదేశాలను మన జిల్లా ప్రజలే కాకుండా విద్యా ర్థులు, యువత, ప్రకృతి ప్రేమికులు, పక్క రాష్ట్రాల ప్రజలు కూడా వచ్చి తిలకించి విజయవంతం చేయాలని తెలిపారు.

## పర్యాటక అభివృద్ధితో ఉపాధి అవకాశాలు

కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత మళ్లీ ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహిం చుకోవడం నిజంగా చాలా ఆనందంగా ఉందని, తిరుపతి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత మొట్టమొదటిసారిగా మనం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఇక్కడ నేలపట్టు పక్షుల అభయారణ్యం, అటకాని తిప్పలో పులికాట్ సరస్సు, బీవీపాలెంలో బోటింగ్ పాయింట్, చుట్టుపక్కల ప్రాంతాలలో ఐలాండ్స్ ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా ఇంకా అభివృద్ధి చేస్తే యువతకు ఉపాధి అవకాశాలతో పాటు స్థానికంగా మత్స్యకారులు అభివృద్ధి అవుతారని, నియోజకవర్గ ప్రజలకు కూడా చాలా ఆదాయ వన రుగా ఉంటుందన్నారు. మూడురోజులు ఉదయం నుంచి సాయంత్రం దాకా పిల్లలకు ఆటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యాటక ప్రేమికులకు ఫొటోగ్రఫీ కాంటెస్ట్ బోటింగ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ జరుగుతాయని చెప్పారు. అనేక రకాల స్టాల్‌లు, శ్రీ సిటీలో కూడా ఈసారి పెద్దఎత్తున సిఎస్ఆర్ కాంక్లేవ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రముఖ బాంబే ఎన్జీవో పర్యావరణ వేత్తలను, పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించామని తెలిపారు. పులికాట్, నేలపట్టు తాలూకా విశిష్టతను వాళ్లకు చెప్పి దీన్ని ఇంకా వచ్చే కాలంలో ఎలా అభివృద్ధి చేయాలో సూచనలతో ప్రణాళికలు తయారు చేయనున్నామని చెప్పారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. కలెక్టర్, జేసీ వాలీబాల్ తదితర క్రీడలలో పాల్గొని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు మున్సిపల్ చైర్మెన్ శ్రీమంత్ రెడ్డి, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం,మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, ఆర్డీవో కిరణ్మయి, టూరిజం ఆర్‌డీ రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్‌రెడ్డి, అటవీ అధికారి సూళ్లూరుపేట హారిక, సంబంధిత అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.


## నేలపట్టు పక్షుల అభయారణ్యం సందర్శన

ముందుగా ఫ్లెమింగో ఫెస్టివల్ 2025లో భాగంగా శనివారం నేలపట్టు పక్షుల అభయారణ్యాన్ని మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. బైనాక్యులర్‌తో పక్షులను వీక్షిం చారు. అబ్బుర పరచే విధంగా ప్రకృతి అందాలు, పెలికాన్ పక్షుల సందడి ఆక ట్టుకునే విధంగా ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు చేపడతా మని చెప్పారు. ప్రజలు తప్పక సందర్శించాలని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మనం ప్రకృతిని ఆస్వాదించాలని కోరారు. మంత్రి వెంట సబ్ కలెక్టర్‌తో పాటు పర్యా టక, అటవీ, రెవెన్యూ అధికారులు ఉన్నారు.



# స్వచ్ఛాంధ్రప్రదేశ్ సంకల్పానికి కలిసి నడుద్దాం

- స్వచ్ఛత-శుభ్రత జీవన విధానం కావాలి
- ప్రతిఒక్కరికీ అవగాహన కలిగించాలి
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- నూజివీడు మండలంలో సామూహిక ప్రతిజ్ఞ




ఏలూరు/నూజివీడు(చైతన్యరథం): పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి స్పష్టం చేశారు. శనివారం నూజివీడు మండలం తుక్కులూరులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుక్కులూరు కూడల్లో మానవహారంగా ఏర్పడి అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత, శుభ్రత ప్రజల జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతినెలా మూడో శనివారం క్రమం తప్పకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామాల్లో పరిశుభ్రమైన గాలి,వాతావరణం ఉండేవని, క్రమేపి జనాభా పెరుగుదల కారణంగా చెత్త పెరిగి ప్రజల ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు.

గత ప్రభుత్వం పారిశుధ్యంపై నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకు పోయిందన్నారు. ఆ చెత్తను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు క్లీన్ చేయించి ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం కలిగించేందుకు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. మన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రోడ్లపై, ముఖ్య కూడళ్లలో చెత్త వేయకుండా నియంత్రించడంలో కూడా ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమన్నారు. ఇందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా పారిశుధ్య నిర్వహణపై మున్సిపాలిటీ, పంచాయతీల్లో ప్రజలు తెలియజేసే సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచే తొమ్మండ్రు బుజ్జి, జెడ్పీ సీఈవో కె.సుబ్బారావు, డీఎల్‌పీవో ఎం.పి.ఎల్.సుందరి, డీఎల్‌డీవో వెంకట్రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# బతికుండగానే డెత్ సర్టిఫికెట్ సృష్టించాడు




- తన స్థలాన్ని ఆడపడుచు పేరుపై మార్చాడు
- ప్రజావినతుల్లో భర్తపై ఓ వివాహిత ఫిర్యాదు
- కుమార్తెను చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు
- పోలీసులను మేనేజ్ చేస్తూ పక్కదారి పట్టిస్తున్నారు
- విచారణ కోసం నెల్లూరుకు చెందిన ఓ తండ్రి వినతి
- భూ కబ్జాలు, సమస్యలపైనే అధికంగా వినతిపత్రాలు
- అర్జీలు స్వీకరించిన హెూంమంత్రి అనిత, అశోక్‌బాబు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజావిన తుల కార్యక్రమానికి ఎక్కువగా భూకబ్జాలు, భూ సమస్యలపైనే ఎక్కువగా అర్జీలు వచ్చాయి. గత ప్రభుత్వంలో ఆ పార్టీ నేతలు ప్రజల సమస్యలను పూర్తిగా గాలికొది లేసి వారే భూ భకాసురులై భూములను కబ్జా చేసిన వైనంపై అర్జీదారులు గోడు వెళ్లబోసుకున్నారు. నాడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని మూగబోయిన బాధితుల గొంతులకు నేడు కూటమి ప్రభుత్వం ఊపిరైంది. అందుకే తమ సమస్యలు చెప్పు కునేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు క్యూ కడుతున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను అణిచి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అశోక్‌బాబు అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.

– గుంటూరుకు చెందిన తిప్పనబోయిన మాధవి సమస్యను వివరిస్తూ తాను బతికి ఉండగానే చనిపోయినట్లు తన భర్త తప్పుడు మరణ ధృవీకరణ పత్రాన్ని సృష్టిం చి తన పేరున ఉన్న స్థలాన్ని వాళ్ల అక్క పేరు మీదకు మార్చుకున్నాడని ఫిర్యాదు చేసింది. తనకు, తన పిల్లలకు ఎటువంటి ఆధారం లేకుండా చేశాడని తనకు న్యాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది.

– తన కుమార్తెను ఆమె భర్త, బంధువులు హతమార్చి ఆత్మహత్యగా చిత్రీకరిస్తు న్నారని అనుమానంగా ఉందని నెల్లూరు రూరల్‌కు చెందిన చల్లా శ్రీనివాసులరెడ్డి ఫిర్యాదు చేశారు. పోలీసులను మేనేజ్ చేస్తూ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని అను మానం వ్యక్తం చేశారు. తన కుమార్తె మృతిపై విచారించి అసలు నిజం బయటకు తీసి దోషులను శిక్షించాలని హెూంమంత్రికి అర్జీ ఇచ్చారు.

– తన కుమారులు పట్టించుకోవడం లేదని బాపట్ల జిల్లా చుందూరు మండలం కారుమూరివారి పాలెంకు చెందిన కారుమూరి విజయలక్ష్మి గోడు వెళ్లబోసుకుంది. తన కుమారులకు తాను రాసి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌లను రద్దు పరచాలని వేడుకుంది.

– నాటి ఎమ్మెల్యే కోన రఘుపతి అండతో తమ స్థలంలోని ఇంటి గోడను కూల గొట్టి తనపై వైసీపీ గుండాలు దాడి చేశారని బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలం గోకరాజునల్లిబోయినవారిపాలెంకు చెందిన వెంకట్రావు తెలిపారు. అంతేకాకుం డా తనను కులం పేరు పెట్టి తిట్టి కొట్టిన క్రోసూరు వెంకటరత్నం, సుందరయ్య, గ్రామ సర్పంచ్ మాదవరావులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో అక్రమాలు జరిగాయని బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోలలపూడి గ్రామానికి చెందిన కందిమళ్ల శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. తన పొలానికి ఉన్న సర్వే నెంబర్‌ను మార్చి తమకు ఉన్న పొలం విస్తీర్ణం ఆన్‌లైన్‌లో తగ్గించి చూపించారన్నారు. అన్యాయాన్ని సరిచేసి తమ భూమిని తమకు ఉండేలా ఆన్‌లైన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

– చెక్కా మురళీమోహన్‌రావు అనే వ్యక్తికి సంబంధించిన ఆస్తి బ్యాంకులో ఉంద ని చెప్పి దానిని విడిపించి ఆ ఆస్తిని కొనుగోలు చేయాలని కోరగా కోటికి పైగా డబ్బులు కట్టామని విజయవాడకు చెందిన రావెళ్ల రాజ్‌కుమార్ తెలిపాడు. తీరా డబ్బులు కట్టాక బ్యాంకులో ఉన్న డాక్యుమెంట్లు బయటకు తీసుకువచ్చి తమకు ఆస్తిని అప్ప చెప్పకుండా మురళీమోహన్‌రావు ఇబ్బంది పెడుతున్నాడని ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశాడు.

– 1970 నుంచి తాము సాగు చేసుకుంటున్న భూమికి పట్టాదారు పాస్‌బుక్‌లు ఇచ్చి ఆన్‌లైన్ చేయాలని గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు వేడుకున్నా పట్టించుకోలేదని కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామానికి చెందిన వాల్మీకి ఆకుల రంగస్వామినాయుడు తెలిపారు. తమ ఆధీనంలో ఉన్న భూమిని తమ పేరుపై ఆన్ లైన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

– 1947లో తన అమ్మ పేరు మీద రిజిస్టర్ అయిన భూమిని కొలిచి సరిహద్దులు చూపించాలని అధికారులను కోరితే పట్టించుకోవడంలేదని కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం గ్రామానికి చెందిన మంగాపతి ఫిర్యాదు చేసింది. తమ భూమిని కొలవకుండా దూపాటి శేషయ్య అనే వ్యక్తి అడ్డుపడుతున్నాడని తెలిపింది. అతనిపై చర్యలు తీసుకుని తమ భూమిని సర్వే చేసి హద్దులు చూపాలని కోరారు.

– తమ భూమికి దొంగ పత్రాలు సృష్టించి వైసీపీ నాయకలు కబ్జా చేశారని తిరుపతి జిల్లా నారాయణ వనం మండలం పాలమంగళంకు చెందిన ఎ.ప్రమీలా రాణి ఆవేదన వ్యక్తం చేసింది. తమను పొలంలోకి వెళ్లకుండా ఇబ్బంది పెడుతున్నా రని అధికారులు విచారించి కబ్జాదారు అనిత నుంచి తమ భూమిని విడిపించాలని వేడుకుంది.

– 70 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న తమ ఇళ్లనుకూల్చేందుకు అధికారులు యత్నించగా కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చామని.. అయినా తహసీల్దారు అధికారులతో వచ్చి తమను బలవంతంగా ఇళ్ల నుంచి బయటకు లాగి ఇళ్లను కూల్చివేశారని అన్నమ య్య జిల్లా గాలివీడు మండలం గోరంచెర్వు పంచా యతీకి చెందిన ఖాజా పీర్ ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దారు తమకు నిలువ నీడ లేకుండా చేసిందని.. రూ.40 లక్షల వరకు నష్టపోయామని వివరించారు. దయచేసి తమకు అన్యాయం చేసిన అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.





చైతన్యరథం

# మొదలైన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు

పోలవరం (చైతన్య రథం): పోలవరం ప్రాజెక్టులో కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇందుకు సంబంధించిన పనులను కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది. 1396 కిలోమీటర్ల పొడవైన డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించారు. 1.5 మీటర్ల మందంతో నది ప్రవాహ మార్గంలో భూమి లోపల దీని నిర్మాణం చేపట్టనున్నారు. పాత డయాఫ్రమ్ వాల్‌కు 6 మీటర్ల ఎగువన కొత్త నిర్మాణం చేపట్టనున్నారు. సగం నిర్మాణం పూర్తికాగానే సమాంతరంగా దాని పైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం



నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ షెడ్యూలు జారీ చేసింది. కొత్త డయాఫ్రం వాల్ కోసం రూ.990 కోట్లు ప్రభుత్వం వెచ్చించనుంది.

# రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్



- వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఉండవ్
- ఉచిత విద్యుత్‌పై సాక్షి అసత్య ప్రచారం
- కూటమి పథకాలను టీడీపీ కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి (చైతన్యరథం): రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్ అందించే విషయంలో ఎటువంటి రాజీ ప్రసక్తే లేదని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి మండలంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా శనివారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అద్దంకి మండలం శింగరకొండ పాలెంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సుజల రక్షిత శుద్ధి కేంద్రంతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడతూ... రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, దానితో పాటు వ్యవసాయ మోటార్లకు ఎటువంటి స్మార్ట్ మీటర్లనూ బిగించబోమని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ విషయంలో సాక్షి దినపత్రిక అసత్య ప్రచారాలు చేస్తుందని మండి పడ్డారు. గత ఆరు నెలలుగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకు వచ్చినా... సాక్షి పత్రికను అడ్డం పెట్టుకుని... వైసీపీ నేతలు దుష్ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. 9 గంటల విద్యుత్ సరఫరాలో ఎవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే... వెంటనే పరిష్కరిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

### మనమే ప్రజల్లోకి తీసుకెళ్లాలి...

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఆరు నెలల్లో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నా... వైసీపీ నేతలు సాక్షి మీడియాను, సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని దుష్ప్రచారాలకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ఉచిత విద్యుత్‌తో పాటు సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా సాక్షి మీడియాలో కథనాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల జగన్ విధ్వంస పాలనకూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని నేటి కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకూ తేడాను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను కోటికిపైగా సభ్యత్వ బలం ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. అదే విధంగా అసత్య వార్తలను ప్రచురించి ప్రజలను తప్పు దోవ పట్టించే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా నేలపట్టున ఫ్లెమింగో ఫెస్టివల్

## పనిలో పనిగా శ్రీసిటీలో ప్రత్యేక సదస్సులు

- జీవవైవిధ్యం - పరిశ్రమల భాగస్వామ్యం, ఎకో-టూరిజం తదితర అంశాలపై చర్చలు
- సూళ్లూరుపేట ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీసిటీ స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్
- ప్రకృతి పరిరక్షణ కోసం ఏటా కోటి వెచ్చిస్తామన్న శ్రీసిటీ ఎండీ

సూళ్ళూరుపేట, (చైతన్యరథం): తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శనివారం ఫ్లెమింగో ఫెస్టివల్ అట్టహాసంగా ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా ఎంపిక చేసిన ఐదు కీలక వేదికలలో ఒకటైన శ్రీసిటీ ప్రాధాన్యత సంతరించుకుంది. జీవవైవిధ్యానికి కార్పొరేట్ సహకారం, సుస్థిరత, ఎకో-టూరిజం అంశాలలో వినూత్న ఆలోచనలు రేకెత్తించే సదస్సులకు ఇది వేదికగా నిలిచింది. ఎగ్జిబిషన్‌లో శ్రీసిటీ ప్రగతిని ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో జరిగిన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) సదస్సులో కార్పొరేట్ చొరవ ద్వారా పర్యావరణ నిర్వహణ, సామాజిక స్పృహ అనే అంశాలపై చర్చించారు. కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సి.సెల్వం, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ నుంచి డాక్టర్ సత్య సెల్వం, శ్రీసిటీ చైర్మన్ సి. శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వివిధ పరిశ్రమల ఉన్నతాధికారులు పాల్గొని సమష్టిగా కీలకమైన వివిధ అంశాలపై ప్రస్తావించారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌లో శ్రీసిటీ యాజమాన్యం పాలుపంచుకోవడం సుస్థిరత,పర్యావరణ పరిరక్షణపట్ల దానినిబద్ధతకు నిదర్శనం అని కలెక్టర్ వెంకటేశ్వర్ వ్యాఖ్యానించారు.పులికాట్ సరస్సు, నేలపట్టుకు సంబంధించిన ప్రాముఖ్యతను, జీవ వైవిధ్యాన్ని వివరించారు. జీవవైవిధ్యాన్ని కాపాడడానికి, ప్రకృతితో సమతుల్యం సాధించడానికి పరిశ్రమలు,స్థానికుల సహకారం ఆవశ్యకతను ప్రముఖంగా ప్రస్థావించారు.తిరుపతి పరిసరాల జీవవైవిధ్యాన్ని డాక్టర్ సెల్వం వివరించారు. పర్యావరణ పరిరక్షణతో వ్యాపార లక్ష్యాలను జత చేయడానికి సామాజిక బాధ్యతల అవసరాన్ని ఆయన వెల్లడించారు. పులికాట్ సరస్సుతోపాటు వలస పక్షుల నివాసాలను కాపాడడానికి కార్పొరేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తూ బీఎన్‌హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ రితే ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. పరిరక్షణ ప్రయత్నాలను మరింత బలోపేతం చేయడం కోసం బీఎన్‌హెచ్ఎస్‌లో భాగస్వామ్యులు కావాలని కంపెనీలను కోరారు. శ్రీసిటీ సీఈవో శ్రీనిరాజు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ పట్ల శ్రీసిటీ నిబద్ధతను వెల్లడించారు.ఈ ప్రాంతంలో కేవలం హరిత పరిశ్రమలను మాత్రమే ఏర్పాటు చేస్తున్నామన్నారు. అభివృద్ధితో పాటు ప్రకృతి పరి రక్షణపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని తెలిపారు.బీఎన్‌హెచ్ ఎస్ ప్రేరణతో తిరుపతి నేచర్ సొసైటీని స్థాపించి ప్రాంతీయ జీవవైవిధ్య అట్లాస్‌ను అభివృద్ధి చేసామన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం మన దృక్పథానికి అనుగుణంగా పులికాట్ సరస్సు వంటి సంపదను కాపాడుకోవడానికి సమష్టి,నిరంతర కృషి అవసరమన్నారు. దీనికోసం ఫ్లెమింగో ఫెస్టివల్ ఎంతో ఉపకరిస్తుందని డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణ ప్రయోజనం కోసం శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబం తరపున సామాజిక బాధ్యతగా ఏటా కోటి రూపాయలు వెచ్చిస్తామని ప్రకటించడం సమావేశానికి కొసమెరుపు.

# పక్షుల పండుగకు ఉచిత బస్సులు

## సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు

తిరుపతి, (చైతన్యరథం): కలెక్టర్ ఆదేశాలతో తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరికీ ఫ్లెమింగో పక్షుల పండుగ గురించి, పులికాట్ సరస్సులో పక్షుల రాక, జీవిన విధానం తదితర విషయాలపై అవగాహన కల్పించడానికి ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారు. ప్రైవేటు యాజమాన్య పాఠశాల ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా 2,600 మంది విద్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ప్రతి 10 మంది విద్యార్థులకు ఒక ఎస్కార్ట్ టీచర్ను నియమించారు. జాగ్రత్తగా తీసుకెళ్ళి తిరిగి వారి గమ్య స్థానాల్లో చేర్చారు. శనివారం సందర్శించిన విద్యార్థులు, ఉపాధ్యాయులందరికీ కలెక్టర్ ఆదేశా లతో జిల్లా విద్యాశాఖ ఉచితంగా బీసీ వెల్ఫేర్ హాస్టళ్లలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. రానున్న రెండు రోజుల్లో మూడువేల మంది విద్యార్థులకు సూళ్లూరుపేట నేలపట్టు పక్షుల కేంద్రం, దివిపాలెం పక్షుల విడిదిని సందర్శించడానికి ఏర్పాట్లు చేశారు.

# పరిశుభ్రతే స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ లక్ష్యం



- అధికారులు, ప్రజలు భాగస్వాములు కావాలి
- ఒకరోజు కార్యక్రమం కాదు.. నిరంతర ప్రక్రియ
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్
- నేను, నా పరిసరాల కోసమంటూ ప్రతిజ్ఞ

కాటూరు (ఉయ్యూరు) (చైతన్యరథం): స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్య లు తీసుకుంటోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. శనివారం ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో రహదారులు, డ్రైనేజ్, పరిసరాలు పరిశుభ్రం చేసి గ్రామస్తులకు కార్యక్రమ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. తడి పొడి చెత్తను వేరు చేసే డస్ట్ బిన్‌లను పంపిణీ చేశారు. అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కోసం శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈరోజు పరిశుభ్రత గురించి నేను వేసే ఈ ముందడుగు రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ... ఈరోజు నుంచి నా తోటి వారికి కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తానని అధికారులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్య క్రమంతో ప్రజలకు పిలుపునిచ్చారు. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు.. నిరంతర ప్రక్రియ అని చెప్పారు. ప్రతి నెలలో మూడో శనివారం ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, సిబ్బంది పరిసరాలను శుభ్రం చేసుకుని ఆదర్శంగా ఉంటూ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపా రు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే చెత్త నుంచి సంపద సృష్టిలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ సక్రమం గా చేపట్టడానికి పది రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత చేపట్టేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలన్నారు. కలుషితం కాని పర్యావరణాన్ని భవిష్యత్తు తరాల వారికి అందించినప్పుడే నిజమైన సంపదని పేర్కొన్నారు. తడి పొడి చెత్త నిర్వహణకు స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్యక్రమం ద్వారా అవసరమైన సామాగ్రిని అంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీపీవో జె.అరుణ, డ్వామా పీడీ కేవీ శివప్రసాద్, ఎంపీడీవో శేషగిరిరావు, తహసీల్దార్ సురేష్‌కుమార్, సర్పం చ్ కొడాలి ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.


# నిత్యస్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్


పాలకొండ నియోజకవర్గంలో టీడీపీ నాయకులు నివాళులు


నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో ఘన నివాళి


సాలూరులో నివాళులర్పిస్తున్న మంత్రి సంధ్యారాణి


పాడేరులో గిడ్డి ఈశ్వరీ, కిడారి శ్రావణ్ నివాళి


నర్సీపురంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌చంద్ర


రంపచోడవరంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శిరీష


విశాఖలో నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు


రాజాంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న శ్రేణులు


ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న హోంమంత్రి అనిత


గుంటూరులో ఎమ్మెల్యే నజీర్, డేగల నివాళి


ధర్మవరంలో నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు


ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు వస్తున్న ఎమ్మెల్యే కన్నా


అద్దంకిలో నివాళుల్పరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవి


విజయవాడలో నివాళులర్పిస్తున్న బొండా ఉమా


పల్నాడులో నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

# తెలుగువారి ఆత్మగౌరవం ఎన్టీఆర్


జంగారెడ్డిగూడెం శ్రీనివాసపురంలో ఘన నివాళి


రామచంద్రాపురంలో నివాళులర్పిస్తున్న మంత్రి శుభాష్


రాజమండ్రిలో నివాళులర్పిస్తున్న ఆదిరెడ్డి వాసు


ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న బుచ్చయ్యచౌదరి


ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జవహర్


మండపేటలో నివాళులర్పిస్తున్న వేగుళ్ల జోగేశ్వరరావు


పి.గన్నవరంలో నివాళులర్పిస్తున్న శ్రేణులు


మామిడికుదురులో నివాళులర్పిస్తున్న శ్రేణులు


గోపాలపురంలో ఎన్టీఆర్‌కు నివాళులు


కొత్తపేటలో నివాళులర్పిస్తున్న బండారు సత్యానందరావు



ఉండ్రాజవరం మండలంలో బూరుగుపల్లి శేషారావు నివాళి


పెద్దాడ గ్రామంలో బొడ్డు వెంకటరమణ చౌదరి నివాళి


రాజోలులో కారణజన్ముడు ఎన్టీఆర్‌కు నివాళి


గన్ని కృష్ణ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ


అమలాపురంలో నివాళులర్పిస్తున్న అయితాబత్తుల

# తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్



గన్నవరం నియోజకవర్గం రంగన్నగూడెం



భట్టిప్రోలులో నివాళులర్పిస్తున్న నక్కా ఆనందబాబు



పొన్నూరు నియోజకవర్గం పెదకాకానిలో ధూళిపాళ్ల




గన్నవరంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ



తెనాలిలో నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని



నివాళులర్పిస్తున్న ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె



నరసరావుపేటలో చదలవాడ అరవిందబాబు నివాళి



చీరాలలో ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో రక్తదానం



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో




గుంటూరు పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు



నందిగామలో నివాళులర్పిస్తున్న తంగిరాల సౌమ్య



తిరువూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి



విజయవాడలో పేదలకు బట్టలు పంపిణీ చేస్తున్న గద్దె



గుడివాడలో వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావు నివాళి



మైలవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వసంత

# ఎన్టీఆర్‌కు వాడవాడలా ఘన నివాళి



గురజాలలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న యరపతినేని




చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న దేవినేని ఉమా




జగ్గయ్యపేటలో నివాళులర్పిస్తున్న నెట్టెం రఘురామ్



చిలకలూరిపేటలో నివాళులర్పిస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు



విజయవాడలో నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు



గన్నె ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న చిత్రం



గుంటూరులో నివాళులర్పిస్తున్న మన్నవ మోహనకృష్ణ



ఎన్టీఆర్‌కు టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర నివాళి



వినుకొండలో నివాళులర్పిస్తున్న జీవీ ఆంజనేయులు

## రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి... ఘన నివాళులర్పించిన శ్రేణులు


తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఘన నివాళులర్పించారు. పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ అంటు నినాదాలు చేశారు. అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు రక్తదానం చేశారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. కడప జిల్లా మైదుకూరులో సీఎం నారా చంద్రబాబునాయుడు శనివారం పర్యటించారు. మైదుకూరులో ఎన్టీఆర్ వర్ధంతి సభలో సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు.బాపట్ల జిల్లా రేపల్లె టీడీపీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తెలుగు ఖ్యాతి ప్రపంచ నలుమూలలా వ్యాప్తి చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని మంత్రి కొనియాడారు. మన్యం జిల్లా సాలూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి సంధ్యారాణి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఎన్టీఆర్ సేవా స్ఫూర్తిని ప్రతిఒక్కరూ కొనసాగించాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆకాక్షించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం దిగుఅబ్బవరంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీక అని అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్స్ అందజేశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు. తెలుగుజాతి గర్వించదగ్గ పేరు ఎన్టీఆర్ అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం, దేవీస్‌పేటలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ప్రజలకు దుస్తులు పంపిణీ చేశారు. ఒంగోలులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు టీడీపీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థకుడు ఎన్టీఆర్ వర్ధంతిని తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రిక్షా తొక్కారు. అనంతరం రిక్షా కార్మికులకు, పేదలకు పాలు, పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. కాకినాడ జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కొండబాబు నివాళులర్పించారు. తరువాత జీజీహెచ్ వద్ద పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు.





జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# యుగపురుషుడు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు





నెల్లూరు, (చైతన్యరథం): ఎన్నో సంక్షేమ పథకాలకు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆద్యులని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి తెలుగుదేశం కార్యాలయంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పరిచయం అక్కర లేని పేరు ఏదైనా ఉందంటే అది ఎన్‌టీఆర్ అనే మూడు అక్షరాలేనన్నారు. తెలుగుదేశం పార్టీతో బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత పెరిగిందన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవం కోసం పార్టీ పెట్టి 9 నెలల వ్యవధిలో అధికారంలోకి వచ్చిన ఘన చరిత్ర ఆయనదన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టు కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా చంద్రబాబు సంక్షేమం అభివృద్ధి రెండిటిని సమంగా చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. తాతకు మించి ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో నారా లోకేష్ ముందుకెళుతున్నారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్ళపాక అనురాధ, టిడిపి నగర అధ్యక్షులు మామిడాల మధు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం పాగావారిపాలెం గిరిజన కాలనీలో నిర్వహించిన ఎన్‌టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి పాల్గొని ఎన్‌టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు వీరేంద్ర నాయుడు, దువ్వూరు కల్యాణ్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, భారీ స్థాయిలో మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాకాలలో



కథానాయకుడిగా, ప్రజానాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సొంతం చేసుకున్న మహనీయుడు నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే పులివర్తి నాని నివాళులు అర్పించారు. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## మనుబోలులో...

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మనుబోలులో ఆయన విగ్రహానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

దేశంలో సంక్షేమ పథకాలను నాంది పలికిన నాయకులు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. రేషన్ కార్డు, పింఛన్, పక్కా ఇల్లు లాంటి ఎన్నో పథకాలకు ఎన్టీఆర్ బ్రాండ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏ జిల్లాకు లేని విధంగా నెల్లూరుకు 146 టీఎంసీల సామర్థ్యం కలిగిన సోమశిల, కండలేరు జలాశయాలు ఉండటం ఎన్టీఆర్ పుణ్యమేనన్నారు. ఈ జలాశయాల విషయంలో అప్పటి ఇరిగేషన్ మంత్రిగా ఎన్టీఆం కు అత్యంత సన్నిహితులైన నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి కూడా కీలకపాత్ర పోషించారన్నారు.

## భవిష్యత్ తరాలు కూడా ఎన్టీఆర్‌కు రుణపడి ఉంటాయి



నెల్లూరు రూరల్: నియోజకవర్గ పరిధిలోని గొల్లకందుకూరు గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికిటిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి, విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.

## గిద్దలూరులో..




పట్టణంలోని శ్రీ విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు, మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది సహకారంతో నిర్వహించిన "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ, నందమూరి అభిమానులు 206 మంది రక్తదానం చేసినట్లు వైద్యులు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బీజేపీ నాయకులు జేవి నారాయణ, పిడతల రమేష్ రెడ్డి, మరియు మండల పార్టీ అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మదనపల్లిలో...



మదనపల్లి పట్టణం ఎన్టీఆర్ సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జనసేన రాయలసీమ కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, టిడిపి యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు , నాదెండ్ల అరుణ్ తేజ్, కృష్ణ రెసిడెన్సీ శశి కుమార్, మదనపల్లి రూరల్ టిడిపి అధ్యక్షులు దేవరంటీ శ్రీనివాసులు, రెడ్డి శేఖర్, పఠాన్ ఖాదర్ ఖాన్, తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్, మోడెం శివ కుమాం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంగోలులో..

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి పసుపులేటి పాపారావు, జిల్లా కార్యదర్శి కేసన శేషమ్మ, సీనియర్ నాయకులు నల్లూరి అశోక్, వేమూరి సుబ్బారావు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి మువ్వా శివ, ఎస్టి సెల్ మీడియా కోఆర్డినేటర్ పి.మురళి కృష్ణ, గోపీ, ఎన్. నాగరాజు, ఇతర నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో..

ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు, బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ.. తెలుగు జాతికి, సినీ రంగానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన అందించిన స్ఫూర్తిని కొనసాగిస్తామని, ఎన్టీఆర్ ఆశయాల కొనసాగింపునకు తెదేపా సభ్యులమంతా కట్టుబడి ఉంటామని తెలియజేశారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.








# సీఎం ర్యాంకుల్లో చిత్తూరుకు రెండవ స్థానం

చిత్తూరు, (చైతన్యరథం) సీఎం ప్రకటించిన ర్యాంకుల్లో చిత్తూరు పార్లమెంటుకు రెండవ స్థానం దక్కడంపై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహంతోనే తాను చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలియజేశారు. పల్లె ప్రాంతాల ప్రగతి కోసం 5 కోట్ల పైచిలుకు ఎంపీ నిధులను కేటాయించామని, గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొన్ని పనులు పూర్తి గాక, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నట్లు చెప్పారు. పాకాల రైల్వే డిపో ఏర్పాటుతో చిత్తూరు పార్లమెంటు రూపురేకలు మారనున్నాయని తెలియజేశారు. మామిడి రైతుల సంక్షేమం పై దృష్టి సారించానని.., ఇందుకోసం చిత్తూరు జిల్లాలో మ్యాంగో బోర్డును నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నామన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చిత్తూరు పార్లమెంటు పరిధిలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు.





## యాదమరిలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**- పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్..**

పూతలపట్టు, చైతన్యరథం: పూతలపట్టు నియోజకవర్గం, యాదమరిలో 29వ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. యాదమరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు.

## తిరుపతిలోని మున్సిపల్ పార్క్‌లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

తిరుపతి, చైతన్యరథం: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్యా రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నర్సింహ యాదవ్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు కార్పోరేటర్లు ఆర్సీ మునికృష్ణ, అనిత, నగరపార్టీ జనరల్ సెక్రటరీ మహేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి స్వచ్ఛ తిరుపతి అందరి బాధ్యతంటూ ప్లకార్డులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు.



# డ్వాక్రా సంఘాల సృష్టికర్త.. ఎన్టీఆర్

**మెగా రుణమేళాలో రూ.12.62 కోట్ల చెక్కు పంపిణి - ఇంటికో పారిశ్రామిక వేత్త తయారు కావాలి..**

**- పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**




పలమనేరు, చైతన్యరథం : డ్వాక్రా సంఘాల సృష్టికర్త దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం మహిళల మెగా రుణమేల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలో కూటమి ప్రభుత్వం మొదటిసారిగా సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమ ప్రభుత్వమని మహిళల అభివృద్దే సమాజాభివృద్ధి అని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజకంగా, పారిశ్రామి కంగా ఎదగాలన్నారు. మహిళల కోసం నాడు ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి వారి అభ్యున్నతికి బీజం వేశారని వివరించారు. ప్రధానంగా దీపం పథకంతో పాటు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళలు స్వశక్తితో రాణించేలా చేసారన్నారు. మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అందులో భాగంగా మహిళలు పారిశ్రామికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక పథకాలను చేపడుతోందని ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక శక్తిగా భవిష్యత్తులో ఎదగాలని బ్యాంకర్లు మహిళలకు విరివిగా రుణాలు అందించి వారికి సహకరించాలని కోరారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ప్రారంభించారని అందు కోసం మనమందరం స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతిజ్ఞ చేశామన్నారు. అనంతరం మహిళా సమాఖ్య సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించండి: ఎమ్మెల్యే పాశిం





గూడూరు, చైతన్యరథం: గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో “సంక్రాంతి సంబరాలు”లో భాగంగా భారతీయ సంప్రదాయ క్రీడలైన గ్రామీణ క్రీడలను మరిచిపోతున్న ఈ రోజుల్లో పట్టణ వాసులకు గ్రామీణ క్రీడల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో గ్రామీణ క్రీడలైన “కోడింబిళ్ళ, బొంగరాల ఆట, గోలిలాట, లక్కీ కార్నర్, తదితర క్రీడలను శనివారం గూడూరులోని అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గూడూరు ఎమ్మెల్యే డా..పాశిం సునీల్ కుమార్ హాజరై క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనే ప్రగతి సేవా సంస్థల్లో సభ్యుడుగా తాను ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఒక వినూత్నమైన ఆలోచనతో అంతరించిపోతున్న గ్రామీణ క్రీడలను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రగతి సేవా సంస్థని అభినందించారు రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రగతి సేవా సంస్థ కి అండగా ఉంటానని తెలియజేశారు. అనంతరం విజయతలకు బహుమతులు అందజేశారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాకారం




**- స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛదివస్ ర్యాలీ**

**- భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు, ప్రజా ప్రతినిధులు**




నెల్లూరు, (చైతన్యరథం): స్వచ్ఛతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలిపేలా స్వచ్ఛాంధ్ర స్థాపనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా శనివారం ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు నెల్లూరు నగరంలోని వీఆర్సీ సెంటర్ నుండి మద్రాస్ బస్టాండ్ మీదుగా గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ర్యాలీ ప్రారంభించారు. మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ వర్గాల ప్రజలు భారీగా పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### డేవిడ్ పేటలో భారీ మానవహారం

వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా ఇందుకూరుపేట మండలం డేవిస్ పేటలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానికంగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎంపీ వేమిరెడ్డి.. ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం భారీ మానవ హారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# తెలుగు ప్రజల స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్





**మాజీమంత్రి డాక్టర్ పల్లె, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి**

పుట్టపర్తి, (చైతన్యరథం) : తెలుగు ప్రజలకు స్ఫూర్తిదాత అన్ని వర్గాల అభ్యున్నతికి, సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిన పేద ప్రజల మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. శనివారం పుట్టపర్తి టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ జెండా ఎగురవేసారు. ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

అదే స్ఫూర్తితో సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వ విధాన నిర్ణయాల వల్ల విశాఖ ఉక్కు మూతపడేలా కార్మికులను వీధి పాలు చేశారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు మాసాల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించి నేడు విశాఖ ఉక్కు పరిశ్రమకు 11,400 కోట్లు ఆర్థిక సాయం తీసుకువచ్చారని అందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ,ముఖ్యమంత్రి చంద్రబాబుకి , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్మికులకు కేకులు మిఠాయిలు పంచిపెట్టారు. పుట్టపర్తిలో పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, ఆధ్వర్యంలో టిడిపి ,కూటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు . ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పండ్లు ఎమ్మెల్యే మాజీ మంత్రి చేతుల మీదుగా కూటమి నాయకులు పంపిణీ చేశారు. అనాధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

**ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఏపీలో టీడీపీ జెండా ఎగిరింది**

**- ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం:** స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తితోనే రాష్ట్రంలో మళ్లీ టీడీపీ జెండా ఎగురవేశామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రజల్ని అణిచివేస్తున్న పాలకుల్ని పారద్రోలి, మళ్లీ ప్రజా పాలనను తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. ధర్మవరంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించారు. ముందుగా గాంధీనగర్‌లో ఉన్న టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి గాంధీనగర్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత ప్రభుత్వాసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న వారికి పాలు, పండ్లు అందజేశారు.

ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగువారిని అణిచివేస్తూ ఢిల్లీ పాలన సాగుతున్న సమయంలో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. కేవలం 9నెలల్లోనే అధికారంలోకి వచ్చి.. ఢిల్లీ పీఠాన్ని కదలించారన్నారు. ఆ రోజే తెలుగు వాడి సత్తా ఏంటన్నది దేశంలో అందరికీ తెలిసేలా చేశారన్నారు. సినిమాల్లోనే కాదు రాజకీయాల్లో కూడా అన్న ఎన్టీఆర్ అలుపెరగని యోధుడిలా ఎన్నో రికార్డ్స్ సృష్టించారన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ ని స్మరించుకుంటూనే ఉంటారన్నారు. ఎన్టీఆర్ కు మా కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. పరిటాల రవీంద్ర రాజకీయాల్లోకి రావడానికి ప్రధానమైన కారణం ఎన్టీఆర్ అని శ్రీరామ్ అన్నారు. ఎన్టీఆర్‌కు, పరిటాల రవీంద్రతో పాటు ధర్మవరంకి కూడా కొన్ని మర్చిపోలేని సంఘటనలు ఉన్నాయన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధన కోసం అనుక్షణం పని చేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

**అన్ని మండల కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు**



**రాప్తాడు :** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, స్థానిక మండల, పంచాయతీ నాయకులతో కలసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్వర్గీయ ఎన్టీఆర్‌కు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని గురించి స్మరించుకుంటూ, రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో నందమూరి తారక రామారావు విగ్రహాలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న వారికి పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

**పరిగిలో...**



పెనుకొండ, : శ్రీ సత్యసాయిజిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ ఆదేశాల మేరకు శనివారం ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరిపారు తేదేపా నాయకులు,కార్యకర్తలు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ విగ్రహానికిపూల మాలలు వేసి నివాళులుఅర్పించారు, అనంతరం అనంతరం ర్యాలీగా వెళుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు పండ్లు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ తేదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజలు సంతోషంగ ఉన్నారంటే కారణం తేదేపానే అన్నారు. నేటి కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. స్థానిక మంత్రి సవిత చొరవతో పెనుకొండ అభివృద్ధి బాటలో నిలుస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడపలో...**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన దార్శనిక నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్, చిన్న చౌక్ వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

**రాయదుర్గం కోటగుమ్మంలో**

**ఎన్టీఆర్ విగ్రహానికి రక్త తిలకం..**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం రాయదుర్గం పట్టణంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. అత్యవసర సమయాల్లో అనారోగ్యం పాలైన వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడానికి నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్థానిక సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో శనివారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపుతో వందల మంది యువత కదిలి వచ్చి శిబిరంలో మమేకం కావడం ప్రస్తావనార్హం. కనీసం 500 యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యం పెట్టుకోగా 730 యూనిట్లు సేకరించారు. శనివారం ఉదయం 10 గంటల సమయానికే శిబిరం కిక్కిరిసిపోయింది. దాతల నుండి రక్త సేకరణకు 37 ప్రత్యేక టేబుల్స్ ఏర్పాటు చేశారు. వివిధ మండలాల నుంచి కదలి వచ్చిన రక్త దాతల కోసం కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అల్పాహారం, భోజన వసతులు కల్పించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు జాతికి నందమూరి తారక రామారావు చేసిన సేవలు త్యాగాలు నేటితరం మరచిపోదన్నారు. మహిళల కు ఆస్థి హక్కు, రూ.2కే కిలో, బియ్యం లాంటి ఎన్నో సంస్కరణలతో ఆయన పేదలకు అండగా నిలిచారన్నారు. నిరుపేదల కోసం ఆయన పేరుపై ట్రస్ట్ స్థాపించి ఆపదలో ఉన్నవారికి ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంక్ ద్వారా ఆపదలో ఉన్నవారికి, ప్రమాదవశాత్తు గాయపడ్డవారికి ఉచితంగా రక్తం అందిస్తున్నారన్నారు. ఈ శిబిరం ద్వారా సేకరిస్తున్న రక్తం ట్రస్ట్ తో పాటు బళ్ళారి ప్రభుత్వ వైద్యశాలకు పంపడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ విధానాలను ముఖ్యమంత్రి చంద్రబాబు మరింత ముందుకు తీసుకెళు తున్నారన్నారు.






# పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

## - రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ వెల్లడి



హార్సిలీహిల్స్, చైతన్యరథం : ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ హార్సిలీహిల్స్ పర్యటన సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశారు. ముఖ్యంగా, పర్యాటక యూనిట్లను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. హార్సిలీహిల్స్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. రూ.9.13 కోట్లతో చేపడుతున్న పనుల పురోగతిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం 5 శాతం పనులు మాత్రమే పూర్తి కావడంతో పర్యాటక శాఖకు భారీ నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యాత్రి నివాస్ వద్ద నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించారు.

ఆ స్థలాన్ని కార్యక్రమాల నిర్వహణకు వినియోగించాలని సూచించారు. అదనంగా, రెవెన్యూ అతిథి గృహాన్ని పర్యాటక శాఖకు బదలాయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పెట్టుబడిదారులకు రాయితీల ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వెల్లడించారు. వెయ్యి దర్శన టికెట్లను రద్దు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల నెలకు కోటి రూపాయల ఆదాయం నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. ఈ



అంశంపై అవసరమైతే ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. చివరగా, పర్యాటక శాఖ సిబ్బంది కోరిక మేరకు యూనిఫాం, బూట్లు త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు.

# స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు సహకరించాలి

## ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్



ధర్మవరం, (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛత వైపు నడిపించేలా అడుగులు వేస్తున్నారని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని హిందూ స్మశానవాటిక సమీపంలో పార్క్ ఏర్పాటు ప్రాంతంలో ఆంధ్రా-స్వచ్ఛ దివస్-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, మున్సిపల్ అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హిందూ స్మశానవాటిక సమీపంలో కొత్తగా పార్కు ఏర్పాటు చేపట్టిన స్థలంలో ముళ్ల కంపలు, చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. శ్రీరామ్ స్వయంగా ఈ పనుల్లో భాగస్వామ్యమయ్యారు. అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో దెబ్బతిందన్నారు. స్వచ్ఛత విషయాన్ని గాలికొదిలేశారన్నారు. ఎంత సేపు స్వార్థ రాజకీయాలే కనిపించాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యం విషయంపై కూడా దృష్టి సారించారన్నారు. ఎక్కడా అపరిశుభ్రత లేకుండా దేశంలో స్వచ్ఛ రాష్ట్రాల్లో ఏపీని ముందు వరుసలో నిలిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇవన్నీ సాధ్యం కావాలంటే ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం అన్నారు. ముందుగా మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రాష్ట్రం స్వచ్ఛత వైపు నడుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక నుంచి ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఉంటుందని ప్రజలంతా ఇందులో పాల్గొనాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

# సొసైటీ సభ్యులుగా చేర్చండి

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు - కల్లుగీత కార్మికుల విజ్ఞప్తి



అనంతపురం, (చైతన్యరథం): తమను కల్లుగీత కార్మిక సహకార సంఘంలో సభ్యులుగా చేర్చాలని గీత కార్మికులు కోరారు, ఈడిగ గౌడ శ్రీశయన యాత కులం నగర అధ్యక్షుడు గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులు శనివారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను కలిశారు. తమ సమస్యలు చెప్పుకున్నారు. 107 సభ్యుల్లో కొంతమంది చనిపోయారని వివరించారు. ప్రస్తుతం కేవలం 75మంది మాత్రమే ఉన్నారన్నారు. నిబంధనల ప్రకారం కల్లు గీత వృత్తిలో వారు సొసైటీలో ఎవరూ లేరని ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు ఏ ఒక్కరినీ సభ్యులుగా చేర్చుకోలేదని వివరించారు. గీత కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే దగ్గుపాట సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలపై ఎక్సైజ్ అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, లాలెప్ప గౌడ్, గోపాల్ గౌడ్, సూరిబాబు గౌడ్, శ్రీరాములు గౌడ్, వెంకటేష్ గౌడ్,నారాయణ స్వామి గౌడ్, గంగాధర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రవి గౌడ్, నాగభూషణ గౌడ్, తరుణ్ గౌడ్, జగదీష్ గౌడ్, ఆదినారాయణ గౌడ్, రమేష్ గౌడ్, గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు

- 46 మంది రైతులకు రాయితీ
- పంట పరికరాలు, యంత్రాలు పంపిణీ
- ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి




కొత్త చెరువు, చైతన్యరథం: రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలంలోని తలమర్లలో రైతు నిర్మించిన మినీ గోకులం షెడ్డులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు కలసి ప్రారంభించారు. అక్కడే తలమల్ల ఇరగంపల్లి కొడంగల్ పల్లి మరోకుంటపల్లి గ్రామానికి చెందిన 46 మంది రైతులకు పంట పిచికారి స్ప్రేయర్లు ,టార్పోలిన్లు, గడ్డి కోసే యంత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి వ్యవసాయ రాయితీ పథకాలు అందజేయలేదని గుర్తు చేశారు. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పుట్టపర్తి నియోజకవర్గంలో 300 మినీ గోకులాలు మంజూరు చేసినట్లు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా 4500 మినీ గోకులాలు మంజూరు చేసినట్లు చెప్పారు. వచ్చే ఏప్రిల్‌లో రైతులకు పంట పెట్టుబడి సాయం రూ 20 వేలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు శ్రీనివాసులు, వలిపి శ్రీనివాసులు, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ ,బాలకృష్ణ రెడ్డి ,మీర్జాపురం గోపాల్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, చిన్నయ్య, కొడవగానిపల్లి శివ, మాధవి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పుట్టపర్తిలో స్వచ్ఛభారత్

పట్టణంలో నీ మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు ,కూటమి పార్టీల నాయకులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించా రు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణం పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. కొత్త చెరువులో భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొత్తచెరువు మండల కేంద్రంలో టిడిపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. మండల కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడే టిడిపి కూటమి నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఎమ్మెల్యే ,మాజీ మంత్రి చేతుల మీదుగా కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కొత్త చెరువు మండల కన్వీనర్లు శ్రీనివాసులు , రామకృష్ణ, సాలెక్కగారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ




లక్ష్మీనారాయణ ,మాజీ సర్పంచ్ శివ ప్రసాద్ ,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, మాణిక్యం బాబా, మాధవి, రాధమ్మ , సురేష్ ,కిష్టప్ప ,టీడీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బుక్క పట్నం లో కన్వీనర్ మల్లి రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి రూరల్ పెడబల్లి లో కన్వీనర్ విజయకుమార్ , శ్రీరామ్ నాయక్, బోమ్మయ్య ఆధ్వర్యంలో నల్లమాడ మండల కన్వీనర్ శంకర్ ఆధ్వర్యంలో , ఓడి చెరువు మండల కేంద్రంలో కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో, కొండక మార్లలో జాకీర్ ,రామాంజి ,రాజారెడ్డి ఆధ్వర్యంలో ఆమడగూరులో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయాల్లో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు టిడిపి జెండా ఎగురవేసి ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులతో కలసి రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు.

# స్వామిత్వ పథకం కింద 65 లక్షల కుటుంబాలకు పైగా ఆస్తి కార్డులు




### వర్చువల్‌గా అందించిన ప్రధాని మోదీ

సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్ పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు ఆస్తి కార్డులను పంపిణీ చేశారు. శనివారం వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. దాదాపు 65 లక్షల మందికి పైగా కార్డులు అందించారు. ఈ పథకం కింద దేశంలోని 10 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 230జిల్లాల్లోని లబ్ధిదారులు కార్డులు అందుకున్నారు. గ్రామీణ ప్రజలకు సాధికారికత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. నేడు మొత్తం 50 వేల గ్రామాల్లోని లబ్ధిదారులకు ఈ పథకం కింద ప్రయోజనం చేకూరింది. ఈసందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. "ఈ 66 రోజు చారిత్రాత్మకమైన రోజు. ఒడిశా, ఛత్తీస్ గఢ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్షలాది మంది ఈ పథకం ప్రయోజనాలు పొందుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు. లబ్ధిదారులకు నా అభినందనలు" అని ప్రధాని పేర్కొన్నారు.

"ఐదేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇన్నేళ్లలో 1.5 కోట్ల మందికి స్వామిత్వ ఆస్తి కార్డులు పంపిణీ చేశాం. ఈ రోజు మరో 65 లక్షల కుటుంబాలు ఈ కార్డులను పొందాయి. దీంతో గ్రామాల్లోని 2.25 కోట్ల మంది తమ ఇంటికి సంబంధించిన శాశ్వత ఆస్తి కార్డులను పొందారు" అని ప్రధాని తెలిపారు. అనంతరం రాజస్థాన్లోని శ్రీగంగానగర్‌కు చెందిన లబ్ధిదారులతో ప్రధాని మోదీ మాట్లాడారు.

# మహా కుంభమేళాలో రాజ్‌నాథ్..

### - ప్రయాగ్ రాజ్‌కు క్యూ కడుతున్న భక్తులు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ మహాకుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక అక్షయ, పాతాళప్పురి దేవాలయం, సరస్వతి కుండ్, హనుమాన్ దేవాలయాలను సందర్శించారు.

మరోవైపు జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా వైభవోపేతంగా కొనసాగుతోంది. ఆరో రోజైన శనివారం ఉదయం 10 గంటల వరకు 19.8 లక్షల మంది కుంభమేళాకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. సుమారు 10 లక్షల మంది కల్పవాసీలు, 9.8 లక్షల మంది సాధారణ భక్తులు నదీ స్నానమాచరించినట్లు తెలిపింది. శనివారం పంచమ తిథి కావడంతో అమృత్ స్నానం ఆచరించేందుకు కోట్ల సంఖ్యలో భక్తులు వస్తారని యూపీ ప్రభుత్వం అంచనా వేసింది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌కు చెందిన 200 మంది గజఈతగాళ్లను సిద్ధం చేసింది. షిఫ్టుల వారీగా వారు విధులు నిర్వహిస్తున్నారు. 700 బోట్లతో నిరంతరం



భద్రతా సిబ్బంది పహారా కాస్తున్నారు. శుక్రవారం సుమారు 7.3 కోట్ల మంది ప్రయాగ్ రాజ్‌కు వచ్చినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

# ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన పాక్.. ఇప్పుడు సొంత ప్రజలనే కబళిస్తోంది

### - విదేశాంగశాఖ మంత్రి జైశంకర్

పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్.. దాయాదిపై విమర్శలు గుప్పించారు. మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకీ ప్రవేశిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్నాయి." అని జైశంకర్ తెలిపారు.



అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు.

భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.

# కేజ్రీవాల్ కాన్వాయ్‌పై దుండగులు రాళ్ల దాడి



ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కాన్వాయ్పై కొందరు దుండగులు దాడికి యత్నించారు. ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఆప్.. ఇదంతా భాజపా కుట్రేనని ఆరోపించింది.

దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యూదిల్లీ నియోజకవర్గంలో కేజీవాల్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. అదే సమయంలో కొందరు దుండగులు ఆయన కాన్వాయ్‌పై రాళ్లు రువ్వారు. "భాజపాకు ఓటమి భయం పట్టుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ పార్టీ ఆందోళనకు గురవుతోంది. అందుకే కేజ్రీవాల్ ప్రచారాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఆయన ప్రచారం చేస్తుండగా.. అదే సమయంలో భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మకు చెందిన కొందరు గూండాలు కాన్వాయ్ పై రాళ్లు రువ్వారు. కానీ, ఈ చర్యలకు కేజీవాల్ భయపడరు. ఎన్నికల్లో ప్రజలు మీకు తప్పకుండా బుద్ధి చెబుతారు" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఆప్ ఆరోపించింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను షేర్ చేసింది.

**ఇద్దరిని ఢీకొన్న కాన్వాయ్..**

ఈ సంఘటనపై భాజపా స్పందించింది. ఆప్ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. "కేజీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టింది. వీరిద్దరినీ ఆస్పత్రికి తరలించారు.ముందున్న ఓటమిని గురించి ఆలోచిస్తూ.. ప్రజల ప్రాణాలకున్న విలువను ఆయన మరచిపోయారు.బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళుతున్నా"అని భాజపా నేత పర్వేశ్‌వర్మ పోస్టు పెట్టారు.

కాగా..దేశ రాజధానిలో ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. మూడో సారి అధికారం సాధించేందుకు ఆప్ ప్రయత్నిస్తుండగా.. ఈ సారి ఎలాగైన ఆప్‌ను గద్దె దించేందుకు కాంగ్రెస్, భాజపా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రచారం వేళ కేజీవాల్ కాన్వాయెపై దాడి జరగడం చర్చనీయాంశంగా మారింది.

# ఆర్‌జీ కర్ కేసులో కోల్‌కతా కోర్టు సంచలన తీర్పు!

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్‌జీ కర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20న శిక్ష ఖరారు చేయనుంది.

ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన జరిగిన 162 రోజుల తర్వాత ఈ కేసులో తీర్పు వచ్చింది. వైద్యురాలిపై సంజయ్‌రాయ్ అత్యాచారం, హత్యకు పాల్పడినట్లు అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్ తెలిపారు. సంజయ్ రాయ్‌పై మోపిన అన్ని అభియోగాలను సీబీఐ నిరూపించినట్లు చెప్పారు. సంజయ్ రాయ్‌కు శిక్ష తప్పదని, బాధితురాలిని అతడు చంపిన తీరుకు యావజ్జీవ కారాగార శిక్ష లేక మరణశిక్ష విధించవచ్చని అన్నారు. సోమవారం శిక్షఖరారు చేస్తామని న్యాయమూర్తి అనిర్బన్ దాస్ పేర్కొన్నారు.

భారతీయ న్యాయ సంహితలోని 64, 66, 103/1 సెక్షన్ల కింద దోషి సంజయ్‌రాయ్‌కు కోర్టు శిక్ష ఖరారు చేయనుంది. ఈ సందర్భంగా కోర్టులో మాట్లాడిన దోషి సంజయ్‌రాయ్, తాను ఈ నేరానికి పాల్పడలేదని తెలిపాడు. ఈ కేసులో తనను తప్పుగా ఇరికించారని అన్నాడు. నేరం చేసిన వారిని వదిలేశారని, ఇందులో ఒక ఐపీఎస్ పాత్ర ఉందని తెలిపాడు. సోమవారం శిక్ష ఖరారు సందర్భంగా దోషి సంజయ్‌రాయ్ మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తామని సీల్దా కోర్టు అదనపు జిల్లా జడ్జి వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పు సందర్భంగా సీల్దా కోర్టు బయట పెద్ద ఎత్తున ప్రజలు గుమికూడారు. వైద్యురాలికి న్యాయం జరగాలని నినాదాలు చేశారు.



గత ఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచార ఘటన జరిగింది. సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న వైద్యురాలిపై నిందితుడు సంజయ్‌రాయ్ అత్యాచారానికి పాల్పడి, హత్య చేశాడు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సివిక్ వాలంటీరైన సంజయ్ రాయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు. అయితే కోల్‌కతా పోలీసులు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు రావడం వల్ల కలకత్తా హైకోర్టు ఈ కేసును సీబీఐకి అప్పగించింది. ఆగస్టు 14న కోల్‌కతా పోలీసుల నుంచి హత్యాచార కేసును సీబీఐ స్వీకరించింది. నిందితుడు సంజయ్‌కు లై డిటెక్టర్ టెస్‌ను నిర్వహించింది.

ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార కేసు దర్యాప్తులో భాగంగా 120 మందికి పైగా సాక్షుల వాంగ్మూలాలను సీబీఐ నమోదు చేసింది. నేరం జరిగిన ప్రదేశంలో నిందితుడు ఉన్నాడని చెప్పడానికి సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ ఒక్కడే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు సీబీఐ పేర్కొంది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగపత్రంలో ప్రస్తావించలేదు. ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌కు సంబంధించిన డీఎన్ఏ, మృతిరాలి శరీరంపై లభ్యమైనట్లు సీబీఐ వెల్లడించింది. ఘటనాస్థలంలో లభ్యమైన వెంట్రుకలు, బ్లూటూత్ ఇయర్ ఫోన్ నిందితుడివేనని తెలిపింది. మృతురాలి రక్త నమూనాలు సంజయ్ రాయ్ దుస్తులు, చెప్పులపై లభ్యమైనట్లు రుజువులను అభియోగపత్రంలో సీబీఐ పేర్కొంది.

***సంజయ్ రాయ్‌కు మరణ శిక్ష విధించాలి***

నిందితుడు సంజయ్ రాయ్‌కు మరణశిక్ష విధించాలని న్యాయస్థానంలో సీబీఐ వాదించింది. సంజయ్ రాయ్ తరపు న్యాయవాదులు మాత్రం తమ క్లయింట్ నిర్దోషి అని, అతనికి వ్యతిరేకంగా సాక్ష్యాధారాలను చిత్రీకరించి ఈ కేసులో ఇరికించారని వాదించారు. జనవరి 9న ఈ కేసులో వాదనలు పూర్తయ్యాయి. సోమవారం తీర్పు వెలువడింది.

***'దర్యాప్తు సగమే జరిగింది'***

మరోవైపు బాధితురాలి తల్లిదండ్రులు మాత్రం దర్యాప్తు సగమే జరిగిందని ఆరోపిస్తున్నారు. ఈ కేసులో ఇతర నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. తమ కుమార్తెకు న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ఘటనా స్థలంలో ఆధారాలను ధ్వంసం చేశారని ఆరోపించారు.

***నిందితుడి ప్రవర్తనలో మార్పులు***

తీర్పు తేదీ దగ్గరపడినప్పుడు నిందితుడు సంజయ్‌రాయ్ ప్రవర్తనలో మార్పు వచ్చినట్లు జైలు వర్గాలు చెబుతున్నాయి. ఆహారం, ఔషధాలు తీసుకోవడం నిందితుడు తగ్గించాడని పేర్కొన్నాయి. నిందితున్ని ప్రత్యేక సెల్‌లో ఉంచి అతనిపై నిరంతరం నిఘా ఉంచారు. అతని కార్యకలాపాలు పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్‌ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారు చేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా, తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడం వల్ల ఈ బెయిల్ లభించింది.

# కాల్పుల విరమణకు వేళాయె..!

## ఇజ్రాయెల్ -హమాస్ లెక్కలే తేలలేదు..

ప్రపంచమంతా ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న గాజా కాల్పుల విరమణ ఒప్పందానికి వేళైంది. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 6:30 గంటలకు ఇజ్రాయెల్– హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రానుందని ఖతార్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. ఈ రెండు వర్గాల కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గురువారం అధికారిక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తొలివిడతగా ఆరువారాల్లో బందీల మార్పిడి ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఒప్పందంతో గాజాలో మళ్లీ శాంతి వీచికలు వీస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ శాంతి ఒప్పందంతో బందీలుగా ఉన్న వందలాది మంది.. తమ కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

***విడుదలయ్యేది ఎవరెవరు?***

ఇజ్రాయెల్ జైళ్లలో బందీలుగా ఉన్నవారిలో తొలి విడతగా 737మందిని విడుదల చేయాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు న్యాయశాఖ ధ్రువీకరించింది. వీరిలో పురుషులు, మహిళలతో సహా పలువురు చిన్నారులూ ఉన్నారు. అయితే, ఖతార్ మంత్రి చెప్పినట్లుగా ఉదయం 6.30కు బందీల విడుదల ప్రారంభం కాకపోవచ్చు. సాయంత్రం 4 గంటల వరకు ఈ విషయంపై ముందుకు వెళ్లబోమని ఇజ్రాయెల్ న్యాయశాఖ చెబుతోంది. బందీల మార్పిడిపై కచ్చితమైన స్పష్టత వచ్చిన తర్వాతే ముందడుగు వేస్తామని చెబుతోంది.

***జకారియాకు ఎదురుదెబ్బ***



కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినా.. జకారియా జుబేదీకి ప్రయోజనం కనిపించడం లేదు. పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ ఆర్మీ విభాగానికి ఆయన నేతృత్వం వహిస్తున్నాడు. పాలస్తీనియన్ల దృష్టిలో అతడో రియల్ హీరో. అయితే, ఇజ్రాయెల్ విడుదల చేయబోతున్న జాబితాలో జకారియా పేరు లేదు. వామపక్ష నేత, లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా పార్టీ సభ్యుడు ఖలీఫా జరార్ మాత్రం విడుదలకానున్నారు. ఈ పార్టీని ఇజ్రాయెల్ సహా, అమెరికా, ఈయూ కూడా ఉగ్రవాద గ్రూపులో చేర్చాయి. అయినప్పటికీ, జరార్ విడుదలకు ఇజ్రాయెల్ సుముఖత చూపడం గమనార్హం. జాబితా ప్రకారం.. 737మందిని విడుదల చేయాలని ఇజ్రాయెల్ నిర్ణయించినప్పటికీ.. హమాస్ చెర నుంచి తమ దేశపౌరులు ఎంతమంది విడుదలవుతారన్న దానిపై తమ నిర్ణయం ఆధారపడి ఉంటుందని ఇజ్రాయెల్ అధికార ప్రతినిధి ఒకరు స్పష్టం చేశారు.

***హమాస్ చెరలో ఎంతమంది?***

అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్లోకి ప్రవేశించి 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చి, దాదాపు 251మందిని హమాస్ బందీలుగా తీసుకెళ్లిపోయింది..అందులో 34మంది మరణించినట్లు ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది.హమాస్‌పై జరిపిన ఎదురుదాడిలో కొంతమందిని ఇజ్రాయెల్ విముక్తుల్ని చేసింది.ప్రస్తుతం 94మంది గాజాలో ఉన్నారు. వారిలో తొలి విడతగా 33మందిని హమాస్ విడుదల చేసే అవకాశముంది.వారిలో ముగ్గురు మహిళా సైనికులు ఉన్నట్లు సమాచారం.

అక్టోబరు 7 దాడి తర్వాత పశ్చిమాసియాలో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కిపోయాయి. హమాస్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడికి దిగింది. హమాస్‌కు మద్దతుగా హిజ్బుల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై బాంబులతో విరుచుకుపడ్డాయి. ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేలమంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు. ఈ యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు తీవ్ర ప్రయత్నాలు చేశాయి. కాల్పుల విరమణ కోసం ఈజిప్టు, ఖతార్ ఇరుపక్షాలతో చర్చలు జరిపాయి. ఈ ఒప్పందానికి అమెరికా మొదటినుంచి మద్దతుగా ఉంది. ప్రస్తుతం జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఖతార్ మధ్యవర్తిత్వం వహించింది. కాల్పుల విరమణకు ఇరువర్గాలు అంగీకరించడంతో ఆదివారంనుంచి అమల్లోకి రానుంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే.. పశ్చిమాసియాలో మళ్లీ శాంతి వీచికలు వీయనున్నాయి.

## ‘అతడి మరణం కలచివేసింది’

### సుచిర్ బాలాజీ మృతిపై ఓపెన్ ఏఐ స్పందన




చాట్ జీపీటీ మాతృ సంస్థ ‘ఓపెన్ ఏఐ’లో నాలుగేళ్లు పరిశోధకుడిగా పనిచేసిన ప్రజా వేగు (విజిల్ బ్లోయర్), భారత సంతతి వ్యక్తి సుచిర్ బాలాజీ (26) ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం తెలిసిందే. మృతిపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఓపెన్ ఏఐపై సుచిర్ తల్లి పూర్ణిమారావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ తరుణంలో ఆ టెక్ సంస్థ నుంచి స్పందన వచ్చింది..

“సుచిర్ బాలాజీ” మా బృందంలో కీలక సభ్యుడిగా కొనసాగారు. అతడి మృతి మమ్మల్ని ఎంతగానో కలచివేసింది. ఈ కేసులో అవసరమైన సాయం చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఈవిషయమై మేం శాన్‌ఫ్రాన్సిస్కో పోలీస్ విభాగాన్నీ సంప్రదించాం. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉన్నందున మేం ఇంతకుమించి స్పందించాలనుకోవడం లేదు” అని ఓపెన్ ఏఐ సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టు పెట్టింది.

ఇదిలాఉంటే.. ఓపెన్‌ఏఐ సంస్థ తన కుమారుడిని హత్య చేసిందని పూర్ణిమారావు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఆ సంస్థకు వ్యతిరేకంగా తన కుమారుడి వద్ద ఆధారాలు ఉన్నాయని, వారు ఏం చేస్తున్నారనే విషయాలు అతడికి తెలుసన్నారు. తమ రహస్యాలు ఎవరికీ తెలియకుండా ఉండాలన్న కారణంతోనే తన బిడ్డను పొట్టనపెట్టుకున్నట్టు ఆరోపించారు. “నా కుమారుడు చనిపోవడానికి ఒకరోజు ముందు పుట్టినరోజు వేడుకలు జరుపుకొన్నాడు. ఒకవేళ తాను ఆత్మహత్య చేసుకోవాలనుకుంటే ఆ వేడుకలు జరుపుకొనేవాడా?” అని ప్రశ్నించారు.

“కేవలం 14 నిమిషాల వ్యవధిలోపే తన కుమారుడి మృతిని ఆత్మహత్యగా అధికారులు తేల్చారు” అని పూర్ణిమ పేర్కొన్నారు. అధికారులు పూర్తి సమాచారం తెలియజేయట్లేదని, వాళ్లు పారదర్శకంగా వ్యవహరించట్లేదన్నారు. కాగా ఈ ఇంటర్వ్యూ పోస్టును ఎలాన్ మస్క్ ఎక్స్ పోస్టు చేశారు. తీవ్రమైన ఆందోళన కలిగించేదిగా మస్క్ పేర్కొన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని తన అపార్ట్మెంట్‌లో గతేడాది నవంబర్ 26న బాలాజీ మృతి చెందాడు. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రాథమిక విచారణ అనంతరం పోలీసులు దీన్ని ఆత్మహత్యగా పేర్కొన్నారు. దీంతో బాలాజీ మృతిపై అతడి తల్లి పూర్ణిమారావు న్యాయపోరాటానికి దిగారు.

## భారత్-అమెరికా సంబంధాల్లో


### సానుకూల ధోరణి: ఎలాన్ మస్క్



భారత్, అమెరికాల మధ్య సంబంధాలు సానుకూల ధోరణిలో ఉన్నాయని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. స్పేస్‌ఎక్స్ స్టార్బేస్ స్థావరంలో భారత్‌కు చెందిన వ్యాపారవేత్తలతో మస్క్ సమావేశమయ్యారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ భారత్, అమెరికాల మధ్య మెరుగైన వాణిజ్య సంబంధాలకు తన మద్దతు ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇరుదేశాల మధ్య సాంకేతికత, అంతరిక్ష అన్వేషణ రంగాలలో సహకారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టెక్నాలజీ, ఆవిష్కరణల రంగాల్లో ప్రపంచ దేశాల్లో భారత్ పాత్ర మెరుగవుతోందని అన్నారు.

ఇండియా గ్లోబల్ ఫోరమ్ నేతృత్వంలోని భారతీయ పారిశ్రామికవేత్తలు, స్పేస్ ఎక్స్ అత్యాధునిక అంతరిక్ష పరిశోధన సౌకర్యాలను సందర్శించారు. దీనికి చెందిన స్టార్షిప్ ఫ్లైట్ 7 ప్రయోగాన్ని వీక్షించారు. సాంకేతికతతో నడిచే సుస్థిరమైన భవిష్యత్తును రూపొందించడంలో భారత్‌కు ప్రపంచ దేశాలు సహకారం అందిస్తున్నాయని.. అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ నిలబడే రోజు త్వరలోనే వస్తుందని ఇండియా గ్లోబల్ ఫోరమ్ వ్యవస్థాపకులు మనోజ్ లాడ్వా పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో క్రమంగా పురోగతి సాధిస్తున్న ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ ప్రతిష్టాత్మక ‘స్టార్షిప్ ప్రయోగాలు చేస్తుందని కొనియాడారు. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడుతున్న సమయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ సారథి మస్క్‌తో చర్చలు ఇరుదేశాల సంబంధాల విషయంలో ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు.

అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా ట్రంప్ ‘డోజ్ ప్రాజెక్టు రూపొందించిన విషయం తెలిసిందే. దీనికి సంయుక్త సారథులుగా టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలను ట్రంప్ నియమించారు. తన ప్రభుత్వంలో సమర్థత పెంచేందుకు వీరు కృషి చేస్తారని తెలిపారు. ఏటా ప్రభుత్వం ఖర్చు పెడుతున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికడతామన్నారు. ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులకు కత్తెర వేయాలని వీరిరువురిని ఆదేశించారు.



## చావు నుంచి తృటిలో తప్పించుకున్నాం

అనూహ్యంగా పదవిని కోల్పోయిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో షేక్ హసీనా కీలక విషయాలు వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పుడు తనపై జరిగిన హత్యాయత్నాల గురించి ఆమె తెలిపారు. గతేడాది ఆగస్టులో అవామీ లీగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో దాదాపు 600మందికి పైగా మరణించారు. దాంతో ప్రధానిగా ఉన్న షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే తనపై హత్యాయత్నం జరిగిందని హసీనా పేర్కొన్నారు. ఆ సమయంలో తాను, తన సోదరి రెహానా 20–25 నిమిషాల వ్యవధిలో చావునుంచి తప్పించుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత భారత్‌కు చేరుకున్నామన్నారు. అవామీ లీగ్ పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో ఆడియో సందేశంలో ఆమె ఈమేరకు వ్యాఖ్యానించారు.

గతంలోనూ పలుమార్లు తనపై జరిగిన హత్యాయత్నాల గురించి హసీనా వెల్లడించారు. 2000 ఏడాదిలో కోటలీపర బాంబు దాడి నుంచి బయటపడ్డాను. 2004ఆగస్టులోనూ ప్రాణాపాయస్థితిలోంచి బయటపడ్డా. మరోసారి 2024 ఆగస్టు 5న చావు నుంచి తప్పించుకోగలిగాను. లేకపోతే ఈపాటికే ప్రాణాలు కోల్పోయి ఉండేదాన్ని’ అని హసీనా పేర్కొన్నారు. ‘నేను ప్రాణాలతో ఉన్నప్పటికీ.. నా దేశంలో, నా ఇంట్లో ఉండే అవకాశం లేకుండా పోయింది’ అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

2000 ఏడాదిలో గోపాల్ గంజ్ జిల్లాలోని కోటలీపరలో ఎన్నికల ర్యాలీకి వెళ్లిన హసీనాపై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ‘హర్కతుల్ జీహాద్ బంగ్లాదేశ్‌కు చెందిన ఉగ్రవాదులు బాంబులు పెట్టి ఆమెను హతమార్చాలని చూశారు. పక్కా సమాచారంతో బాంబు నిర్వీర్య బృందాలు వాటిని తొలగించడంతో దాడినుంచి హసీనా బయటపడ్డారు. 2004 ఆగస్టులో ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీలో దాడి జరిగింది. ఇందులో 24మంది మృతి చెందగా.. 500 మంది గాయపడ్డారు. ఈ దాడిలో హసీనాకు సైతం గాయాలయ్యాయి.

పదహారేళ్లుగా కొనసాగుతున్న షేక్ హసీనా ప్రభుత్వం గతేడాది ఆగస్టులో జరిగిన ఉద్యమం కారణంగా పడిపోయింది. దీంతో పదవీచ్యుతురాలైన ఆమె.. స్వదేశాన్ని వీడి భారత్‌కు వచ్చి ఓ రహస్య ప్రాంతంలో నివసిస్తున్నారు. తర్వాత స్వదేశంలో ఆమెపై అనేక కేసులు నమోదయ్యాయి. అరెస్టు వారెంట్లు కూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే హసీనాను తమకు అప్పగించాలంటూ గత డిసెంబరులో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం భారత ప్రభుత్వానికి ఒక దౌత్య సందేశం పంపింది. అయితే, ఈ వ్యవహారంపై తాము వ్యాఖ్యానించాల్సిందేమీ లేదు’ అని భారత విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అప్పట్లో ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆమె పాస్‌పోర్టును బంగ్లా ప్రభుత్వం రద్దు చేసింది.

### ఛాంపియన్స్ ట్రోఫీ 2025 భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ!

# సిరాజ్‌పై వేటు.. వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగే భారత జట్టును చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రకటించాడు. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి శనివారం మీడియా సమావేశంలో పాల్గొన్న అజిత్ అగార్కర్.. 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు వివరాలను వెల్లడించాడు.

గాయంతో బాధపడుతున్న జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ అప్‌డేట్ కోసం వేచి చూస్తున్నామని తెలిపాడు. ఫిట్‌నెస్ సాధించక పోతే ఇంగ్లండ్‌తో తొలి రెండు వన్డేలకు బుమ్రా అందుబాటులో ఉండడని చెప్పాడు. అతని స్థానంలో హర్షిత్ రాణా ఆడుతాడని పేర్కొన్నాడు. రోహిత్ శర్మకు డిప్యూటిగా శుభ్‌మన్ గిల్ వ్యవహరిస్తాడని స్పష్టం చేశాడు.

దేశవాళీ క్రికెట్‌లో కరుణ్ నాయర్ నిలకడగా రాణిస్తున్నా.. ప్రస్తుత పరిస్థితుల్లో జట్టులో అతనికి చోటు లేదని అజిత్ అగార్కర్ తెలిపాడు. అద్భుత ప్రదర్శనతో అతను తమ దృష్టిని ఆకర్షించాడని, ఎవరైన గాయపడితే అతన్ని పేరును పరిశీలిస్తామని చెప్పాడు.

అందరూ ఊహించినట్లుగానే జట్టులో ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు. మహమ్మద్ సిరాజ్ మినహా సీనియర్ ఆటగాళ్లందరికి



అవకాశం దక్కగా.. కుర్రాళ్ల కు మరోసారి నిరాశే ఎదురైంది. విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రిత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా జట్టులో చోటు దక్కించుకున్నారు.

ఆస్ట్రేలియా పర్యటనలో దారుణంగా విఫలమైన మహమ్మద్ సిరాజ్‌పై వేటు పడింది. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం కల్పించారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి రిజర్వ్ ప్లేయర్‌గా అవకాశం దక్కింది. అతనితో పాటు ఆవేశ్ ఖాన్, వరుణ్ చక్రవర్తి ట్రావెలింగ్ రిజర్వ్‌లో ఉన్నారు. సంజూ శాంసన్‌కు కూడా నిరాశే మిగిలింది. స్పిన్ ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యత ఇవ్వడంతో సిరాజ్‌కు జట్టులో అవకాశం దక్కలేదని తెలుస్తోంది.

***ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి భారత జట్టు:***

రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్

***రిజర్వ్ ప్లేయర్స్:*** నితీష్ కుమార్ రెడ్డి, ఆవేశ్ ఖాన్, వరుణ్ చక్రవర్తి

***ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు:***

రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, హహర్షిత్ రాణా(రిజర్వ్ ప్లేయర్).

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా నిలిచేది ఆ జట్టే..

### - సునీల్ గవాస్కర్ జోస్యం!



ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్ విజేతగా నిలుస్తుందని టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ అంచనా వేసాడు. ఈ టోర్నీలో తీవ్ర పోటీ ఉన్నప్పటికీ.. ఆతిథ్య దేశంగా పాకిస్థాన్‌కే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డాడు.

ఫిబ్రవరి 19 నుంచి పాకిస్థాన్ వేదికగా హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీ జరగనున్న విషయం తెలిసిందే. భారత్ మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నాయి. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరగనుంది. చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ 2017లో నిర్వహించగా.. పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఫైనల్లో భారత్‌ను ఓడించి టైటిల్‌ను అందుకుంది.

తాజాగా ఈ టోర్నీ గురించి మాట్లాడిన సునీల్ గవాస్కర్.. సొంతగడ్డపై పాకిస్థాన్‌ను ఓడించడం ప్రత్యర్థులకు కష్టమేనని చెప్పాడు. 'ఛాంపియన్స్ ట్రోఫీలో ఫేవరేట్ అనే ట్యాగ్ హోమ్ టీమ్‌కే ఇవ్వాలి.

సొంతగడ్డపై పాక్‌ను ఓడించడం సులువైన పనికాదు. స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరింది. ఈ విషయాన్ని అందరు గుర్తుంచుకోవాలి. ఇప్పుడు కూడా పాకిస్థాన్ జట్టుకు అలాంటి అవకాశమే ఉంది. సొంతగడ్డపై ఆ జట్టును ఓడించడం కష్టమే. అందుకే పాకిస్థాన్ ఫేవరేట్‌గా భావిస్తున్నా'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

మరోవైపు దుబాయ్ పిచ్‌లు పేస్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటాయని టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. పేస్ విభాగంగా బలంగా ఉన్న జట్టు విజేతగా నిలుస్తుందన్నాడు. ఈ టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టును శనివారం ప్రకటించారు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ కొనసాగనుండగా.. అతనికి డిప్యూటిగా శుభ్‌మన్ గిల్ వ్యవహరించనున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ సాధిస్తే ఈ టోర్నీలో ఆడుతాడని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెలిపాడు. మహమ్మద్ సిరాజ్ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌ను ఎంపిక చేశారు. వెటరనే పేసర్ మహమ్మద్ షమీ కూడా జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు.

## పాపం కరుణ్ నాయర్.. విజయ్ హజారే ట్రోఫీ విజేతగా కర్ణాటక!

ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీని కర్ణాటక సొంతం చేసుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో మయాంక్ అగర్వాల్ సారథ్యంలోని కర్ణాటక 36 పరుగుల తేడాతో కరుణ్ నాయర్ కెప్టెన్సీలోని విదర్భను ఓడించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆల్‌రౌండర్ శ్రేయస్ గోపాల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో కర్ణాటక విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇక విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక విజేతగా నిలవడం ఇది ఐదోసారి.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కర్ణాటక నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 348 పరుగులు చేసింది. రవిచంద్రన్ సమరణ్(92 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 101) సెంచరీతో చెలరేగాడు. కృష్ణన్ శ్రీజిత్(74 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 78), అభినవ్ మనోహర్(42 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 79) హాఫ్ సెంచరీలతో రాణించారు. విదర్భ బౌలర్లలో దర్శన్ నల్కండే(2/67), నచికేత్ భుటే(2/70) రెండేసి వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్, యశ్ కదమ్ తలో వికెట్ తీసారు.

అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన విదర్భ 48.2 ఓవర్లలో 312 పరుగులకే ఆలౌటై ఓటమిపాలైంది. ఓపెనర్ ధ్రువ్ షోరే(111 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 110) ఒక్కడే సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చిన విదర్భ కెప్టెన్ కరుణ్ నాయర్ కీలక



ఫైనల్లో దారుణంగా విఫలమయ్యాడు. 31 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 27 పరుగులే చేసి వెనుదిరిగాడు.

ఈ మ్యాచ్‌కు ముందు 7 ఇన్నింగ్స్‌ల్లో వరుసగా 112 నాటౌట్, 44 నాటౌట్, 163 నాటౌట్, 112, 122 నాటౌట్, 88 నాటౌట్‌లతో మొత్తం 752 పరుగులు చేసిన కరుణ్ నాయర్ ఆఖరి మ్యాచ్‌లో 27 పరుగులే చేసి 779 పరుగులతో ఈ టోర్నీని ముగించాడు. ఇంత అద్భుతమైన ప్రదర్శన కనబర్చినా.. అతన్ని సెలెక్టర్లు పట్టించుకోలేదు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన జట్లలో చోటివ్వలేదు.

ప్రస్తుత పరిస్థితుల్లో కరుణ్ నాయర్‌కు టీమిండియాకు ఎంపిక చేసే పరిస్థితి లేదని, ఎవరైన గాయపడితే అతని పేరును పరిశీలిస్తామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. ఎన్ని పరుగులు చేసినా భారత జట్టులో చోటు దక్కలేదనే బాధనో ఏమో కానీ.. కీలక ఫైనల్లో కరుణ్ నాయర్ విఫలమయ్యాడు. దాంతో తొలిసారి ఫైనల్ చేరిన విదర్భ రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకుంది.

## రేపు లఖ్‌నవూ కీలక ప్రకటన

ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి తేదీలు వెలువడిన సంగతి తెలిసిందే. మార్చి 21 నుంచి కొత్త ఎడిషన్ ప్రారంభమవుతుందని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించారు. ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన కొద్దిరోజులకే మెగా లీగ్ అభిమానులతో సందడి చేయించనుంది. ఇక ఫ్రాంచైజీలన్నీ తమకు అందుబాటులో ఉన్న ప్లేయర్లతో క్యాంప్‌లు నిర్వహిం చేందుకు సిద్ధమైపోయాయి. ఈ క్రమంలో లఖ్నవూ సూపర్ జెయింట్స్ కూడా సోమవారం రెండు విషయాల్లో కీలక ప్రకటనలు చేయనున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అందులో ఒకటి కెప్టెన్సీ కాగా.. మరొకటి కొత్త జెర్సీని విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

వీరిలో ఎవరు?

గత ఐపీఎల్ మెగా వేలంలో భారత స్టార్ ప్లేయర్ రిషబ్ పంత్‌ను రూ.27 కోట్లకు లఖ్‌నవూ దక్కించుకుంది. దీంతో అతడికే సారథ్య బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం ఉంది. కానీ, పంత్‌కు గట్టి పోటీనివ్వడానికి నికోలస్ పూరన్ ఉన్నాడు. మెగా ఆక్షన్‌కు ముందు రిటెన్షన్‌లో రూ.21కోట్లకు పూరన్‌ను ఎల్ఎస్‌జీ అట్టిపెట్టుకుంది. మరోవైపు ఆసీస్ టీ20 జట్టు సారథి మిచెల్ మార్ష్, దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఐడెన్ మారమ్ కూడా ఈ రేసులో ఉన్నారు. అయితే, గతేడాది కేఎల్ రాహుల్ స్థానంలో కొన్ని మ్యాచ్లకు పూరన్ నాయకత్వం వహించాడు. దిల్లీ కెప్టెన్‌గా ఉన్న పంత్‌ను భారీ మొత్తం వెచ్చించి మరీ సొంతం చేసుకుంది. లఖ్‌నవూ యజమాని సంజీవ్ గోయెంకా కూడా పంత్ పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో పలువురు క్రికెటర్లు పాల్గొనే అవకాశం ఉందని లఖ్‌నవూ క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

### ఇండియా ఓపెన్ 2025..

## సాత్విక్-చిరాగ్ జోడీ ఓటమి!



ఇండియా ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. పురుషుల డబుల్స్‌లో సెమీ ఫైనల్ చేరి టైటిల్ ఆశలు రేకెత్తించిన సాత్విక్ సాయిరాజ్ రాంకీరెడ్డి-చిరాగ్ శెట్టి జోడీ ఫైనల్ చేరలేకపోయింది. శనివారం జరిగిన రెండో సెమీఫైనల్లో భారత్ ద్వయం 18-21, 14-21 తేడాతో మలేషియా జోడీ గో స్జే ఫీ-నూర్ ఇజ్జుద్దీన్ చేతిలో ఓటమిపాలైంది.

ఈ మ్యాచ్‌లో మలేషియా జోడీ ముందు భారత్ ద్వయం తేలిపోయింది. తొలి గేమ్‌లో కాస్త పోటీనిచ్చినా.. రెండో గేమ్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది. దాంతో ఈ మ్యాచ్‌ను మలేషియా ద్వయం ఏకపక్షంగా గెలుచుకుంది. సాత్విక్-చిరాగ్ జోడీ ఓటమితో ఈ టోర్నీలో భారత్ కథ ముగిసింది.

శుక్రవారమే స్టార్ షట్లర్ పీవీ సింధు ఓటమిపాలైన విషయం తెలిసిందే. వివాహం అనంతరం ఈ టోర్నీలోనే బరిలోకి దిగిన సింధు అద్భుత ప్రదర్శనతో క్వార్టర్ ఫైనల్ చేరింది. కానీ ఇండోనేషియా ప్లేయర్, పారిస్ ఒలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్ మరిస్కా తుంజుంగ్ చేతిలో ఖంగుతిన్నది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు 9-21, 21-19, 17-21తో పోరాడి ఓడింది. పురుషుల క్వార్టర్స్‌లో కిరణ్ జార్జ్ 13-21, 19-21 తేడాతో యాంగ్ వెంగ్(చైనా) చేతిలో ఓటమిపాలయ్యాడు.

## బ్లో అప్

కీర్తి సురేష్



# శోభిత.. అదరగొట్టింది



తెలుగు అమ్మాయిగా ఇండస్ట్రీలో మంచి ఫేమ్ ఉన్న హీరోయిన్స్‌లో నటి శోభిత ధూళిపాళ ఒకరు. రీసెంట్‌గా అక్కినేని ఇంటి కోడలిగా కూడా అడుగు పెట్టింది. అయితే శోభిత హిందీలో కూడా మంచి ఫేమస్. తాను గత ఏడాది హాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చింది. ప్రముఖ హీరో దేవ్ పటేల్ చేసిన "మంకీ మ్యాన్" అనే భారీ యాక్షన్ సినిమాలో ఈమె కీలక పాత్ర పోషించింది.

అయితే ఈ సినిమా అనుకున్న రేంజ్ సక్సెస్ అందుకోలేదు కానీ లేటెస్ట్‌గా 77వ బ్రిటీష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్‌లో షైన్ అయ్యింది. పలు హాలీవుడ్ చిత్రాలు డెడ్ పూల్ అండ్ వూల్వరీన్ అలాగే ట్విస్టర్స్, ది ఫాల్ గయ్, రెబల్ రిడ్జ్‌లాంటి సినిమాలు దాటి బెస్ట్ యాక్షన్ అండ్ అడ్వెంచర్ సినిమాగా అదరగొట్టింది. దీంతో శోభిత దీనిని అసలు నమ్మలేకపోతున్నానని పోస్ట్ చేసి తన ఎగ్జైట్మెంట్‌ని వ్యక్తం చేసింది. దీనితో తన పోస్ట్ వైరల్‌గా మారింది.

# తమన్ వ్యాఖ్యలపై చిరు పోస్టు!



'డాకు మహారాజ్' సక్సెస్ ప్రెస్‌మీట్‌లో సంగీత దర్శకుడు తమన్ చేసిన వ్యాఖ్యలు వైరలైన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ నెగిటివిటీ సినిమాపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిని ఉద్దేశించి తాజాగా చిరంజీవి స్పందించారు. ఎక్స్ వేదికగా పోస్ట్ పెడుతూ.. "డియర్ తమన్.. నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అనిపించింది. విషయం సినిమా అయినా, క్రికెట్ అయినా, లేదా మరో సామాజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతిఒక్కరూ తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా ఉంటుందనేది ఆలోచించాలి. ఎవరో అన్నట్టు మాటలు ఉచితమే, కానీ, అవే మరొకరిలో స్ఫూర్తి నింపుతాయి. అలాగే ఇంకొకరిని నాశనం చేస్తాయి. కాబట్టి దేనిని ఎంచుకుంటావనేది నీపైనే ఆధారపడి ఉంటుంది. మనం పాజిటివ్‌గా ఉంటే ఆ ఎనర్జీ మన జీవితాలను పాజిటివ్‌గా ముందుకు నడిపిస్తుంది" అని చిరంజీవి రాసుకొచ్చారు. చిరు పోస్టుపై తమన్ స్పందించారు. "డియర్ అన్నయ్యా... ఎంత కాదనుకున్నా మనుషులం కదా. ఒక్కోసారి ఆవేదన గుండె తలుపులు దాటి వచ్చేస్తూ ఉంటుంది. పేగు తెంచుకొని పుట్టిన బిడ్డని కళ్లు తెరిచే లోపలే చిదిమేస్తుంటే వచ్చిన బాధ అది. నన్ను అర్థం చేసుకొని స్పందించిన మీ మాటలు నాకు జీవితాంతం గుర్తు ఉంటాయి" అని పేర్కొన్నారు.

# సూర్య నో చెప్పడమే బాధించింది..



విక్రమ్ హీరోగా గౌతమ్ మేనన్ తెరకెక్కించిన చిత్రం 'ధృవ నక్షత్రం'. దాదాపు ఏడేళ్ల క్రితమే సిద్ధమైన సినిమా అనివార్య కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో గౌతమ్ మేనన్ సినిమా విశేషాలు పంచుకున్నారు. దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తానన్నారు. "ధృవ నక్షత్రం కథను తొలుత వేరే హీరోలకు చెప్పాను. అనివార్య కారణాల వల్ల వారు రిజెక్ట్ చేశారు. వారి అభిప్రాయాన్ని అర్థం చేసుకున్నా. రిజెక్ట్ చేసినందుకు బాధపడలేదు. కానీ ఈ కథకు సూర్య నో చెప్పడాన్ని తట్టుకోలేకపోయా. అది నన్నెంతో బాధించింది" అన్నారు. "ధృవ నక్షత్రం' విడుదల కోసం ఎంతో ప్రయత్నిస్తున్నా. తప్పకుండా దానిని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాం. ఎన్నో ఏళ్ల క్రితం దీనిని తెరకెక్కించినప్పటికీ ప్రేక్షకులు ఏమాత్రం బోర్ ఫీల్ కారు. దీనిని పాత కథ అనుకోరు. నేటితరం ప్రేక్షకులకు తప్పకుండా ఇది నచ్చుతుందని నమ్ముతున్నా. ఇటీవల విడుదలై విజయాన్ని అందుకున్న 'మదగజ రాజ' సుమారు 12 ఏళ్ల క్రితం తెరకెక్కించారు. ఆ సినిమా ఇటీవల విడుదలై సక్సెస్ అందుకోవడం నాకు ఆనందాన్నిచ్చింది. ఆ సినిమా మాదిరిగానే మా సినిమా కూడా ప్రేక్షకులను అలరిస్తుందని నమ్ముతున్నా" అని గౌతమ్ మేనన్ చెప్పారు.

స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రమే 'ధ్రువ నక్షత్రం'. ఏడేళ్ల క్రితమే చిత్రీకరణ పూర్తి చేసుకున్న సినిమా ఆర్థిక సమస్యల కారణంగా విడుదల కాలేదు. దీనిపై ఇప్పటికే పలుమార్లు గౌతమ్ వాసుదేవ్ మేనన్ అసహనం వ్యక్తంచేశారు. ఇది వాయిదా పడడం బాధను మిగుల్చుతుందన్నారు. చిత్రం వాయిదా విషయంలో ఎన్నో రోజులుగా మనశ్శాంతి లేదు. నా కుటుంబం ఆందోళన చెందుతోంది. నాకు ఎటైనా వెళ్లిపోవాలనిపిస్తోంది. కానీ, పెట్టుబడిదారులకు సమాధానం చెప్పాలని ఉంటున్నా' అని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు.

## లాస్ ఏంజిల్స్‌లో కార్చిచ్చు..

# అవార్డుల వేడుక వాయిదా




అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో దావానంలా వ్యాపించిన కార్చిచ్చు వల్ల మరోసారి క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక వాయిదా పడింది. లాస్ ఏంజిల్స్‌లో మంటలు ఇంకా అదుపులోకి రానందున అవార్డుల వేడుకను వాయిదా వేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే క్రిటిక్స్ ఛాయిస్ అవార్డులను జనవరి 12న నిర్వహించా లని భావించారు. కానీ అప్పటికే లాస్ ఏంజెల్స్‌లో మంటలు చెలరేగడంతో అవి జనవరి 26కు వాయిదా వేశారు. కార్చిచ్చు ఇప్పటికీ అదుపులోకి రాకపోవడంతో ఫిబ్రవరి 7కు మరోసారి రీ షెడ్యూల్ చేశారు. శాంటామోనికా లోని బార్కర్ హ్యాంగర్‌లో ఈ ఈవెంట్ నిర్వహించనున్నట్టు సంస్థ పేర్కొంది. ఇక ఈ ఏడాది జరగనున్న క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల్లో సమంత– వరుణ్ ధావన్ నటించిన వెబ్ సిరీస్ 'సిటడెల్ హనీ బన్నీ' పోటీ పడనుంది. ఉత్తమ విదేశీ భాష సిరీస్ నామినేషన్‌లో ఇది చోటు దక్కించుకుంది. అత్యంత ప్రేక్షకాదరణ పొందిన ఈ సిరీస్ అవార్డును సొంతం చేసుకుంటుందో, లేదో తెలియాలంటే ఫిబ్రవరి 7వరకు ఆగాల్సిందే. మరోవైపు లాస్ ఏంజెలెస్‌లోని కార్చిచ్చు కారణంగా ఆస్కార్ నామినేషన్ల ప్రక్రియ రెండుసార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. జనవరి 17న ప్రకటించాల్సిన ఆస్కార్ నామినేషన్లను మొదట జనవరి 19కు వాయిదా వేశారు. తాజాగా నామినేషన్లను జనవరి 23న ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇక ఈ ఏడాది ఆస్కార్ రద్దు అయ్యే అవకాశం ఉందంటూ వస్తోన్న వార్తలపై అకాడమీ సభ్యులు స్పందించారు. అలాంటి నిర్ణయం ఏదీ తీసుకోలేదన్నారు. ఆస్కార్ వేడుకల్లో మార్పు ఉండదని స్పష్టంచేశారు. ఒకవేళ అలాంటిది ఉంటే ఫిల్మ్ అకాడమీనే స్వయంగా ప్రకటిస్తుందన్నారు. 1000మంది ఈ వేడుకల వల్ల ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. 96 ఏళ్ల చరిత్రలో ఇప్పటివరకు ఎప్పుడూ ఈ ఈవెంటును క్యాన్సిల్ చేయలేదన్నారు. కొవిడ్ సమయంలోనూ వాయిదా మాత్రమే వేసినట్లు గుర్తుచేశారు.

# సైఫ్‌కు ఊర్వశి సారీ



సైఫ్ అలీఖాన్‌కు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా క్షమాపణలు చెప్పారు. సైఫ్‌పై జరిగిన దాడి రెండు రోజులుగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. సినీ ప్రముఖులు దీనిపై స్పందిస్తూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. ఇక ఈ దాడి గురించి నటి ఊర్వశీ రౌతేలా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన త్వరగా కోలుకోవాలన్నారు. అయితే, ఆ సమయంలో ఊర్వశీ తన వజ్రపు ఉంగరాన్ని చూపించడం, దాని గురించి మాట్లాడటం తీవ్ర విమర్శలకు దారితీసింది. తాజాగా ఈ విషయంపై ఆమె సైఫ్‌కు క్షమాపణలు చెప్పారు. ఈమేరకు ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టారు. "సైఫ్ సర్.. మీకు ఈ మెసేజ్ చేరుతుందని ఆశిస్తున్న. మీగురించి మాట్లాడే సమయంలో నేను ప్రవర్తించిన తీరుకు విచారం వ్యక్తంచేస్తున్నా. ఈ విషయంలో మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నా. ఆ ఇంటర్వ్యూ ఇచ్చే సమయంలో మీపై జరిగిన దాడి తీవ్రత నాకు తెలియదు. గత కొన్ని రోజుల నుంచి నేను 'డాకు మహారాజ్ విజయోత్సాహంలో ఉన్నాను. దీంతో ఆ సినిమావల్ల నాకు వచ్చిన బహుమతులు గురించి మాట్లాడాను. ఈ విషయంలో సిగ్గు పడుతున్నా. నన్ను క్షమించండి. ఈ దాడి తీవ్రత తెలిశాక బాధపడ్డాను. ఆ సమయంలో మీ ధైర్యం నిజంగా ప్రశంసనీయం. మీపై గౌరవం పెరిగింది" అని తన పోస్టులో రాసుకొచ్చారు. సైఫ్ కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. ఆ తర్వాత కొద్ది గంటలకే ఊర్వశి ఆ పోస్టును తొలగించారు.

డాకు మహారాజ్ సక్సెస్ కావడంతో తనకు ఎంతోమంది బహుమతులు పంపించారని ఊర్వశీ ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే, తన బహుమతులను దాడికి ముడిపెట్టి మాట్లాడడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. "సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను నటించిన డాకు మహారాజ్ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పటివరకు రూ.150కోట్లు వసూళ్లు సాధించింది. నాకు మా అమ్మ వజ్రపు ఉంగరం గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ ఇచ్చారు. కానీ, వీటిని బహిరంగంగా ధరించి బయటకు వెళ్లే పరిస్థితి లేదు. ఎందుకంటే ఎవరైనా మనపై అలా దాడి చేస్తారనే భయం ఉంటుంది" అన్నారు. ఈ వ్యాఖ్యలపై ట్రోల్స్ రావడంతో ఊర్వశీ తాజాగా క్షమాపణలు చెప్పారు.